నవతెలంగాణ
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com



## ప్రతీ గ్రామానికి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్



- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో కిట్ల పంపిణీ కార్యక్రమంలో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి, ప్రతీ గ్రామానికి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందిస్తునట్లు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం, యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో రాజాపూర్ ఉన్నత పాఠశాలలో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ (వాలీబాల్, క్రికెట్ కిట్, డాంబుల్స్, టీ షర్ట్స్) అందిస్తున్నామన్నారు.

## అవిభక్త గొర్రె పిల్ల జననం



నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని అంచన్ పల్లి గ్రామంలో బుధవారం ఎనిమిది కాళ్ళు,మూడు చెవులు,ఒక తలతో గొర్రె పిల్ల జన్మించి చనిపోయారు.అంచన్ పల్లి గ్రామానికి చెందిన మజీకే రాములు అనే గొర్రెల కాపరి గొర్రెలను పెంచుకొని జీవనం కొనసాగి స్తున్నారు. గొర్రెల మందలో ఓ గొర్రె వింత గొర్రెపిల్లకి జన్మనిచ్చింది.జన్మించిన కాసేపటికి గొర్రె పిల్ల చనిపోయిందని,యజమాని తెలిపారు.ఎనిమిది కాళ్లతో వింత గొర్రె పిల్ల జన్మించడంతో స్థానికులు ఆశ్చర్యంగా చూశారు.ఈ ఘటనపై పశువైద్యాధికారి రాంప్రసాద్ ను సంప్రదించగా జన్యు లోపంతో ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతాయని తెలిపారు.

# ప్రాణాపాయంలో గురుకులాలు

- విషతుల్యం అయిన ఆహారం
- నిర్వహణ లోపంతో గురుకులాలు
- ఆత్మహత్యలు, ఫుడ్‌పాయిజన్, ర్యాగింగ్‌లతో సతమతం
- నిర్వాహకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం
- శంకర్‌నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు



(ఫైల్ ఫోటో )



నవతెలంగాణ-మహబూబ్‌నగర్
ప్రాంతీయప్రతినిధి /అచ్చంపేట రూరల్

విద్య వైద్యంతో పాటు ఉపాది రంగాలను బలోపేతం చేస్తామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన పాలకులు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారు. గురుకులా ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నమ్మ బలుకుతున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితులు బిన్నంగా ఉన్నాయి. ముఖ్యంగా పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. పిల్లలను సక్రమ మార్గంలో ఉంచాల్సిన ఉపాధ్యాయులే వక్రమార్గంలో నడుస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మన్న నూరు గ్రామంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఉంది. మార్చి 6న ఇదే సాంఘీక సంక్షేమ వసతి గృహంలో దళిత సామాజిక వర్గానికి చెందిన నిఖిత పాంశాల క్లాస్‌రూములోనే ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్య పట్ల అనేక ఆరోపణలు వచ్చాయి. ఉపాధ్యాయులు అనుసరిస్తున్న విధానాల వల్లనే ఈ ఘటన జరిగిందని పలు ప్రజా సంఘాలు ఆరోపణలు చేశాయి. మంద కృష్ణ, జెట్టి ధర్మరాజులు ఇది ఆత్మహత్య కాదని హత్య అని దోషులను తేల్చాలని ఆందోళనలు చేశారు. ఇటువంటి బయానక ఘటన మరవక ముందే కలుషితమైన సెప్టెంబరు 14న ఆహారం తిని సుమారు 300 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. కడుపు నొప్పి, శ్వాస సమస్యలతో ఆసుపత్రిలో చేరారు. వీరిని వివిధ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. వరస ఘటనలు చూసి పిల్లల తల్లిదండ్రులు కొద్ది రోజులు తమ పిల్లలను ఇంటికి తీసుకొని పోయారు. ఈ ఘటన మరవక ముందే అక్టోబర్ రెండు గాంది జయంతి నాడు 10 మందికి పైగానే ఆసుపత్రిలో చేరారు. వీరికి శ్వాస కోస వ్యాదులు కడుపునొప్పి వ్యాదులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అచ్చంపేట పట్టణంలోని సాంఘీక సంక్షేమ పాఠశాలలో సీనియర్లు జూనియర్లను కొట్టి వాతలు పెట్టి హింసించిన ఘటనలు ఉన్నాయి.



(ఫైల్ ఫోటో )

**హైకోర్టు జోక్యం చేసుకున్న ఆగని ఘటనలు**

మన్ననూరు సాంఘీక సంక్షేమ పాఠశాలలో జరిగిన ఫుడ్‌పాయిజన్ ఘటన పట్ల హైకోర్టు జోక్యం చేసుకున్నా... సమస్య తీరడం లేదు. రెండు రోజుల క్రితం మరోసారి ఫుడ్‌పాయిజన్‌కు గురికావడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో అనేక గురుకుల పాఠశాలలోనూ... నిర్వహణ లోపబూయిష్టంగా ఉంటుంది. అందుకే గురుకులంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు బోజనం అందివ్వాలని పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

**దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి.**



ఇలా విద్యార్థినిలు తరుచుగా ఫుడ్ పాయిజన్‌కు గురి అయితే దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా బీపీ, షుగర్‌తో జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే సమస్యలు రావు.

డాక్టర్ వంశీకృష్ణ,అచ్చంపేట

గురుకులాలు సమస్యల నిలయాలుగా మారాయి. తీసుకొనే ఆహారం, సీనియర్ల ర్యాగింగ్‌తో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. కారణం ఏదైనా కావచ్చు విద్యార్థుల ప్రాణం మీదికి తెస్తున్నారు. కేజీ నుండి పీజి వరకు ఉచిత విద్య మాట అటుంచుతే... కనీసం పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక వసతులనైనా కల్పించడం లేదు. మూడు నెలల క్రితం దళిత సామాజిక వర్గానికి చెందిన నిఖిత ఆత్మహత్య ఘటన మరవక ముందే ఫుడ్ పాయిజన్‌తో 200 మంది విద్యార్థినిలు అస్వస్తతకు గురయ్యారు. రెండోసారి మల్లి సోమవారం 50 మంది కలుషితమైన ఆహారం తిని ఆసుపత్రి పాలయిన ఘటన చోటుచేసుకొంది. వరస ఘటనలు చూస్తుంటే గురుకులాలపై పాలకులకు ఉన్న చిత్త శుద్ధి ఏపాటిదో మనకు అర్థం అవుతోంది.

**నిర్వాహకుల నిర్లక్ష్యమే కారణం**



మన్ననూరు సాంఘీక సంక్షేమ వసతి గృహంలో తరుచుగా ఫుడ్ పాయిజన్ జరుగుతోంది. దీంతో విద్యార్థులు అస్వస్థతకు గురౌతున్నారు. పేదలకు నాణ్యమైన విద్య భోజనం అందిస్తు న్నామని చెబుతూ.. ఇటువంటి ఘటనలకు కారణం అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరోసారి జరుగకుండా చూడాలని కోరుతున్నాం.

శంకర్‌నాయక్,
గిరిజన సంఘం నాయకులు అచ్చంపేట

## సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణల పై చట్టపరమైన చర్యలు: ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే వారిపై చట్టపరమైన తీసుకోబడుతాయని జిల్లా ఎస్పీ కే నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైన వ్యక్తులుగాని, సంస్థలు గాని ఎవరిపైనగాని తప్పుడు ఆరోపణలకు చేసిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాలను వేదుక చేసుకోని తప్పుడు పోస్టులు చేస్తే వారిపై తీసుకునే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరోపణలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసేందుకుగాను వినియోగించిన కంప్యూటర్లు, ల్యాప్ టాప్లు, హర్డ్ డిస్కు, సెల్ఫోన్లు ట్యాబ్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలను స్వాధీనం చేసుకొని, సాక్ష్యాల సేకరణ, దర్యాప్తులో భాగంగా వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలిస్తామని తెలిపారు.

## గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను నైపుణ్యతను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల ఎదుట గ్రామీణ క్రీడా ప్రాణంగాలకు సీఎం క్రీడలకు పంపిణీ ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటిసి శశిరేఖ బాలు కలిసి సర్పంచ్లకు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించడం లక్ష్యంగా సర్పంచులు ,ఎంపీటీసీలు అధికారులు పనిచేయాలని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు నాయక్, ఎంపీడీవో సాయి లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,వాడియాలసర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు, నాయకులు ప్రతాప్ రెడ్డి, శివప్రసాద్, గోపాల్, కృష్ణారెడ్డి ,జగన్ గౌడ్, భాస్కరాచారి ,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కీ'శే.గోవర్ధన్ గౌడ్ కూతురు మణి చందన వివాహానికి 10వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు యాదగిరి, ఏఎంసీ డైరెక్టర్ అల్లె తిరుపతయ్య, మాజీ డైరెక్టర్ దేవేందర్, కేసీఆర్ సేవాదళ్ మండల అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, యూత్ వింగ్ మండల అధ్యక్షుడు బంగారి వెంకటేష్, భీమగళ్ళ నర్సింలు, నజీమ్, పల్లె రవి, నవీన్, వాస జగదీష్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లోకి చేరికలు



నవతెలంగాణ - బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి బుధవారం చర్చల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో దాదాపు 100 మంది చేరారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారితోపాటు కేతిరెడ్డిపల్లి, గాలిగూడా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, చింతకుంట తండాకు చెందిన నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పెద్దల సమక్షంలో పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా మండల బి,ఆర్,ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు. .

## నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ - వీపనగండ్ల.

మండల ఎంపీ డివో కార్యాలయం లో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న బద్రీనాథ్ ను వనపర్తి సమీపంలో హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వీపనగండ్ల మండలాల గ్రామాల సర్పంచులు నరసింహారెడ్డి, మౌలాలి, విజయ్ కుమార్, రఘునాథ్ రెడ్డి, రామేశ్వరరావు, నారాయణ తీవ్రంగా ఖండించారు. హత్యకు గల కారణాలు భూ తగాదాల పేరుతో అతి కిరాతకంగా పట్టపగలు చంపిన నిందితులను అధికారులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

## కొనసాగుతున్న ఆశ వర్కర్ల సమ్మె

నవతెలంగాణ- ఆత్మకూర్

అమరచింత మండల కేంద్రంలో బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆశా వర్కర్లు పదవరోజు సమ్మె కొనసాగించారు. ఇట్టి సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్,జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు కరోన సమయంలో ఇంటింటికి తిరిగి వైద్య సేవలు అందించాలని, అటువంటి వారిపై ప్రభుత్వం మొండి వైఖరి వీడి వారి సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా కనీస వేతనాలు 26,000 ఇయ్యాలని, పిఆర్సి ప్రకటించాలని , పిఎఫ్ గ్రాడ్యుటి,కల్పించాలని,ఆశ వర్కర్లకు ఉచిత స్కోటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శాంతమ్మ ,సంధ్య, అరుణ, సుజాత ,సుశీల, జయ రాణి, తదితరులు పాల్గొన్నారు.



# కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ - మహబూబ్ నగర్

రామాయణం అర్థమయ్యేలా రాసిన మొల్ల మన తెలంగాణ బిడ్డ అన్ని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు పురావస్తు శాఖమంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ వద్ద... తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పద్మావతీ కాలనీ తెలంగాణ వైతాళికులు మహనీయుల విగ్రహాలు ఇక్కడే ఉన్నందు, గ్రీన్ బెల్ట్ వద్ద రూ. 2.50 కోట్లతో బ్యూటిఫికేషన్ పండ్లు చేపడతామని తెలిపారు. రాముడు, సీత, లక్ష్మణుడి గురించి రాసిందే రచయిత్రి మొల్ల అని ఆయన గుర్తు చేశారు. సమైక్య రాష్ట్రంలో మొల్లకు గుర్తింపు దక్కలేదని వారు అన్నారు. ఎక్కడా లేనివిధంగా మహనీయుల విగ్రహాలకు నెలవుగా పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ నిలవడం గర్వంగా ఉందని అన్నారు.కుమ్మరి వృత్తి సమాజానికి నాగరికతను కామినేని నేర్పియాలని గుర్తు చేశారు.అల్యూమినియం పాత్రల్లో తింటే భయంకరమైన వ్యాధులు వస్తాయని అందరూ మట్టి పాత్రలు వాడాలని తెలిపారు. భవిష్యత్తులోనూ కులవృత్తులపై ఆధారపడిన వారందరికీ ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, స్థానిక కౌన్సిలర్ కట్టా రవికిషన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు కె బుగ్గన్న, జిల్లా కోశాధికారి రవి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారుల ఈ కేవైసీ లో సవరణలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రేషన్ కార్డ్ లబ్దిదరులకు ఈ కే వై సి సవరణ చేయాలని . తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షు ఎ రాములు అన్నారు మంగళవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుత రేషన్ కార్డులో పేర్లు ఉన్నటువంటి ప్రతి ఒక్క లబ్దిదారులు ఆయా రేషన్ షాపులకు వచ్చి ఈ కేవైసీ చేయాలన్న ప్రభుత్వ నిబంధన సరికాదని విమర్శించారు. తమ పొట్టకూటి కోసం చదువుల నిమిత్తం సుదూర ప్రాంతాలలో నివసిస్తున్నారని అటువంటివారు స్వగ్రామాలకు వచ్చి ఈ కేవైసీ చేయాలన్న నిబంధనను సడలించాలని డిమాండ్ చేశారు చాలామంది ప్రజలకు వేలిముద్రలు పడక ఇబ్బంది పడుతున్నారని అటువంటివారికి. ఐరిస్ విధానం ద్వారా ఈ కేవైసీ పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా సిఎస్సి. మీసేవ సెంటర్లలో ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ గ్రామపంచాయతీల లో చనిపోయినటువంటి పేర్లు అధికారులే రేషన్ కార్డ్ నుంచి తొలగించే అవకాశం అధికార్లకే.ఇవ్వాలని.. ఈ చిన్న సమస్యను చూపి ప్రజలను గందరగోళానికి గురి చేయటం ఏమిటని ప్రశ్నించారు. మరియు కొత్త రేషన్ కార్డులకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలన్నారు. పేర్లు చేర్పులు మార్పులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి జగన్ కడియాల మోహన్ లు అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం అమలు చేసి గృహనిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళితబంద్ ప్రతి దళితునికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు నాయకులు భగవంతు కురుమూర్తి యాదయ్యా మైబస్ పాల్గొన్నారు.




# ఆశా వర్కర్లు భిక్షాటన



నవతెలంగాణ- మిడ్జిల్

ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణమ్మ తెలిపారు. సమ్మెలో భాగంగా బుధవారం మండలంలో బిక్షాటన వేశారు. పారితోషకం మాకొద్దు కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేది ఆశా వర్కర్లేనని ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండడానికి ఆశా వర్కర్లు ఎంతో కష్టపడి పనిచేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండలానికి వచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు లక్ష్మమ్మ ,యాదమ్మ ,నర్మద రాజేశ్వరి తిరుపతమ్మ యాదమ్మ రాధిక ,పుష్ప ,సునీత ,వరలక్ష్మి, చంద్రకళ, విజయలక్ష్మి ,సుజాత, చెన్నమ్మ, అంజమ్మ శోభ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైటా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆశా వర్కర్లు

**హన్వాడ :** మండల కేంద్రంలో చేపట్టిన ఆశల నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరింది ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా హన్వాడ గ్రామంలో బిక్షాటన కార్యక్రమం చేపట్టారు తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామంలోని ప్రధాన రహదారుల వ్యాపారుల దగ్గర బిక్షాటన చేశారు తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగించిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అని అన్నారు వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు




**ఆశాలకు బీఎస్పీ పార్టీ మద్దతు**

మండలంలో ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మండల బహుజన సమాజ్ పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వం వెంటనే ఆశలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు గ్రామాలలో మొట్టమొదట ప్రజలకు వైద్యం అందించే ఆశా కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు ఈ కార్యకమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## మోడీ సభ ఏర్పాట్లు బీఆర్ఎస్ వే

- 6 గ్యారెంటీలే కాంగ్రెస్ ను గెలిపిస్తాయి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్వాల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణలో రెండు చోట్ల మోడీ సభ ఏర్పాట్లను టిఆర్ఎస్ పార్టీ వాలే చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబేదుల్లా కొత్వాల్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో అనువాదం మండలంలోని టంకర మల్కాపూర్ చింతార్పల్లి గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో కలిశారు. కాంగ్రెస్ పార్టీ కండువాగల్పి ఆహ్వానించిన తరువాత జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్ రెడ్డి సీనియర్ నాయకులు ఎన్. పీ వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే అన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పదేపదే చెబుతున్న బిజెపి పార్టీకి బీ టీం టిఆర్ఎస్ అని అక్షరాల రుజువైందన్నారు. స్వయాన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోట కెసిఆర్ కలిసిన విషయాలు బయటకు వచ్చాయని వారు తెలిపారు.3 రోజుల క్రితం బూత్పూర్ మండల కేంద్రంలో జరిగిన మోడీ సభ ఏర్పాట్లు జన సమీకరణ టిఆర్ఎస్ పార్టీ వాలే చేశారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను తగ్గించేందుకు రెండు పార్టీలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయని వారు అన్నారు. సీనియర్ నాయకులు ఎన్. పి. వెంకటేష్ మాట్లాడుతూ మహబూబ్నగర్ నియోజకవర్గంలో రెండున్నర లక్షల ఓటర్లు ఉంటే నియంత మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇప్పటికే ఇతర పార్టీ వాళ్ళను అందరిని భయపెట్టి 5 లక్షల కండువాలు కట్టారని వారు ఆరోపించారు. ప్రజలంతా టిఆర్ఎస్ వెంటే ఉన్నారని గ్లోబల్ ప్రచారానికి మంత్రి తెర లేపారని ఇక ఈ నియోజకవర్గంలో ఆయన ఆటలు సాగవని వారు అన్నారు. సీటు ఎవరికి వచ్చిన అందరం ఐక్యంగా పనిచేసే పార్టీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బెక్కరి అనిత పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ జిల్లా కార్యదర్శి ఫిరోజ్ ఖాద్రి, రాములు యాదవ్ సాయిబాబా పాల్గొన్నారు.

## 'జీవో 60 ప్రకారం వేతనాలు ఎక్కడ ?'



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి జీవో నెంబర్ 60 ని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ పేరు సెక్యూరిటీ కార్మికులకు వర్తింప చేస్తూ న్యూ టెండర్ పాలసీలో ప్రకటించిన కొత్త వేతనాల అమలు ఎక్కడ అని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.సురేష్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు జివో నెంబర్ 60, టెండర్ గైడ్లైన్స్,డియంఈ ఆదేశాల ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం ఆసుపత్రి కార్మికులు జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జీవన్ కి నిరవధిక ఆందోళన నోటీసులను అందించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల అవకతవకలపై అనేక పర్యాయాలు వివిధ రూపాలలో ఆందోళనలు ఫిర్యాదులు చేసిన కాంట్రాక్టర్ హార్థిక దోపిడి ఆగడం లేదని దీనితో కార్మికులు సగటు వేతనంలో పిఎఫ్ ఈఎస్ఐ లో భారీగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు గత్యంతనులేని పరిస్థితుల్లో న్యాయం చేయాలని ఆగస్టు 5న నిరవధిక ఆందోళన సమ్మె నోటీసులు అందజేశామని దీనితో ఒకటి రెండు సార్లు మాత్రమే కాంట్రాక్టర్ తో జాయింట్ మీటింగ్ జరిగిన చూస్తాం చేస్తామంటూ కుంటి సాకులతో దాటవేసి ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. కనుక తక్షణమే కాంట్రాక్టర్ పై విచారణ జరిపి చర్య తీసుకోవాలని కార్మికులకు తగిన న్యాయం చేయాలని లేనిచో నిరవధిక ఆందోళనకు చేపడుతామని తెలుపుటకు చింతిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు జీ.మొగులన్న, రంగన్న ,బాలరాజ్ ,పురుషోత్తం, దేవానంద్, యాదయ్య, పద్మ ఎల్లమ్మ ,నాగలక్ష్మి, సంధ్య ,లక్ష్మి ,నాగమణి ,తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే లేకుండా.. పరిహారం ఇవ్వకుండా...

- రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణమా...?
- విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం)



**జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**

నవ తెలంగాణ - వనపర్తి

ఏదైనా రిజర్వాయర్, ప్రాజెక్టు చేపట్టాలంటే చట్ట ప్రకారం ముందుగా రైతులకు నోటీసులు వేసి భూసేకరణ చేపట్టి గ్రామీణ స్థాయిలో చర్చించి ఒప్పించిన తర్వాతే ఏదైనా అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని, అలాకాకుండా చట్ట విరుద్ధంగా భూ సేకరణ లేకుండా, రైతులకు కనీస సమాచారమే లేకుండా రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోవడం ఏమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ప్రశ్నించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాన్గల్ మండలం రేమద్దుల గ్రామం 413, 414, 415, 416, 417 సర్వే నెంబర్లలో రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతుందని ఆయన తెలిపారు. ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణం చేపడితే దాదాపు 200 ఎకరాల రైతుల భూమి ముంపునకు గురవుతుందన్నారు. ఆ సర్వే నంబర్లలో అందరూ పేద రైతులే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ బాధాకరమైన విషయం ఏమిటంటే రైతులకు ఇప్పటివరకు సమాచారమే ఇవ్వకుండా, అభిప్రాయాలు తెలుసుకోకుండానే రిజర్వాయర్ నిర్మాణం పట్టాలని భావిస్తుందన్నారు. ఏదైనా అభివృద్ధి కార్యక్రమం చేపట్టే ముందు భూసేకరణ చేపట్టాల్సి వస్తే రైతులకు ముందుగానే నోటీసులు పంపాలన్నారు. అలా పంపకుండా కనీసం దండోరానైనా వేయించకుండా, గ్రామ సభ తీర్మానం లేకుండానే ఈ పనికి శ్రీకారం చుట్టాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా రైతులకు సమాచారం ఇచ్చి అభిప్రాయ సేకరణతో పాటు గ్రామ సభ తీర్మానం చేసి అప్పుడు మాత్రమే భూమి పూజ, శంకుస్థాపన చేయడానికి పూనుకోవాలని ఆయన సూచించారు. ఇవేవీ చేయకుండానే శంకుస్థాపన చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజలు రైతులతో చర్చించాకే రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోవాలన్నారు. ఈ రిజర్వాయర్ ముంపు రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. లేదా భూమికి భూమి అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రైతులందరూ అంగీకరించాలన్నారు. తర్వాతనే రిజర్వాయర్ పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఇక్కడ మరో విషయం ఏమిటంటే రిజర్వాయర్ నిర్మాణంతో ముంపునకు గురయ్యే భూమంతా ఫారెస్ట్ కు సంబంధించినదన్నారు. ఫారెస్ట్ లో రిజర్వాయర్ నిర్మాణం చేయాలంటే గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అన్నారు. ఇలాంటివి ఏమీ రిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు లేవన్నారు. కాబట్టి ఈ రిజర్వాయర్ నిర్మాణం కోసం చేపట్టే భూమిపూజ శంకుస్థాపన పనులు ఆపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో సాగు చేస్తున్న రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకూ సీపీఐ(ఎం) అండగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## బతుకమ్మ చీరల పంపిణీ




నవతెలంగాణ -వీపనగండ్ల

మండలంలోని ఆయా గ్రామాలకు ప్రభుత్వం 8833 బతుకమ్మ చీరలు మంజూరు చేశామని మండల తాసిల్దార్ వరలక్ష్మి పేర్కొన్నారు వీపనగండ్లకు, 798, రేషన్ కార్డులకు గాని 710 మందికి, రెండవ షాప్ 831, గాను 740, మందికి, గోవర్ధనగిరి లో 778 గాను 690 మందికి, సంగినేనిపల్లి 573, గాను 510 మందికి, తూముకుంట 679 గాను 600 మందికి, రెండో రేషన్ షాప 583 మందికి గాను, 515 మందికి, సంపత్ రావు పల్లి 416 మందికి గాను 368 మందికి, సంగినేనిపల్లి 563 మంది గాను, 498 మందికి, కల్వరాల్ల 532 మంది గాను 498 మందికి , రెండవ షాప్ 44 గాను, 360 మందికి పుల్గర్ చర్ల 74 4 గాను 658 మందికి గోపాల్ దిన్నె 768 గాను 679 మందికి, బొల్లారంలో 543 కు గాను 480 మందికి, వల్లభాపురం 462 గాను 410 మందికి, మొత్తం 9965 గాను 8833 మందికి బతుకమ్మ చీరలు రావడం జరిగిందని ఆయా గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ పేర్కొన్నారు

**పెద్దకొత్తపల్లి :** మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో బుధవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ లబ్దిదారు లైన ఆడపడుచులకు బతుకమ్మ చీరాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. రాధ,బాలస్వామి , ఎంపీటీసీ డి. రవి కుమార్ ,గ్రామ సెక్రటరీ పాల్గొన్నారు.

**తిమ్మాజిపేట:** మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జడ్పిటిసి దయాకర్ రెడ్డి ఎంపీడీవో కరుణశ్రీ దసర పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలను విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు.ఆడబిడ్డలకు దసరా కానుకగా బతుకమ్మ చీరలు గ్రామాలవారీగా బతుకమ్మ చీరలను ఆడబిడ్డలందరికీ అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఏపీఎం శ్రీహరి ఉపసర్పంచ్ ఇబ్రహీం జిల్లా మార్కెట్ డైరెక్టర్ కవిత ప్రజాప్రతినిధులు అధికారులు బిఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ మహిళలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- వీపనగండ్ల

ఒక్కరోజులో అభివృద్ధి జరగాలంటే అంతా అభివృద్ధి జరగదని ఇది నిరంతర ప్రక్రియ గా అభివృద్ధి చెందుతుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అన్నారు . మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో హైమాస్ట్ లైట్లను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభం చేశారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శివాలయం కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు సొంతంగా కొంత సహకారం చేస్తానని, ప్రభుత్వపరంగా 50 లక్షలు నిధులు మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ చంద్రకళ తో పాటు పలువురు, యువకులు, ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గత పాలకుల కంటే తాను అభివృద్ధి చేయడం జరిగిందని సిసి రోడ్లు డ్రైనేజీలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీ పనగండ్లకు డబల్ రోడ్డు బీటీ మంజూరు చేసి పూర్తిచేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానవల్ల అభివృద్ధి కుంటుపడుతుందని విమర్శించారు. మోడీ పాలమూరు వచ్చిన రాజకీయం మాటలు చెప్పడం జరిగింది కానీ తెలంగాణ అభివృద్ధి చేశామని చెప్పడానికి మాట్లాడలేదన్నారు. తెలంగాణలో వరి ధాన్యం అధికంగా సాగవుతుందని ధాన్యం కొనుగోలు చేయాలని ఢిల్లీలో మూడు రోజుల పాటు మంత్రులు అధికారులు ఉన్న అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. తిరిగి కేంద్రం తెలంగాణలో అంత వరి సాగు చేశారా అవహేళనగా మాట్లాడడం జరిగిందని అన్నారు సీఎం కేసీఆర్ రెండువేల కోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు గ్రామంలో రెండో విడత గొర్రెల కోసం కట్టిన డీడీలు కట్టి ఇది నెలలవుతున్న గొర్రెల పంపిణీ జరగలేదని కాపర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు త్వరలోనే గొర్రెల పంపిణీ చేపట్టడం జరుగుతుందని ఆందోళన చెందవద్దని సూచించారు. ఒక రోజుల్లోనే అంతా అభివృద్ధి జరగదని నిరంత ప్రక్రియగా అభివృద్ధి జరగడం జరుగుతుందని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో, తుంకుంట సింగిల్ ఉండి చైర్మన్ రామన్ గౌడ్, గ్రామ సర్పంచ్ చంద్రకళ, గోపాల్ దిన్నె సర్పంచ్ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ కురుమయ్య బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నాయకులు, ఎద్దుల సురేందర్ రెడ్డి, శేఖర్, సురేష్ రెడ్డి, పెద్ద బుచ్చిరెడ్డి, బిచ్చన్న ,లక్ష్మయ్య, వేటూరి కురుమయ్య, పాల్గొన్నారు



నవతెలంగాణ
వనపర్తి
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com



## ఆర్టీసీ అమరవీరులను స్మరించుకుందాం

- ఆర్టీసీ కార్మిక సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసి) పిలుపు

నవతెలంగాణ -వనపర్తి

చారిత్రాత్మక ఆర్టీసీ కార్మికుల 55 రోజుల సమ్మె 2019 వ సంవత్సరంలో ప్రారంభమైన అక్టోబర్ 5 తేదీని "ఆర్టీసి రక్షణ - కార్మికుల త్యాగాలదినం"గా జరపాలని, ఆరోజు ఆర్టీసి సమ్మె పోరాటంలో అమరులైన కార్మికులను స్మరించుకోవాలన్నారు. వారికి ఘనమైన నివాళులు అర్పించాలని ఆర్టీసీ కార్మిక సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసి) పిలుపునిచ్చింది. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 5 వ తేదీన గురువారం ఉదయం10.00 గం లకు వనపర్తిడిపో వద్ద జరుగనున్న "ఆర్టీసీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం"లి లో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు అందరూ పాల్గొని మన ఆర్టీసీ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించాలని వనపర్తి డిపో ఆర్టీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

# మరో కోనసీమలో పాలమూరు

- రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు







నవ తెలంగాణ -వనపర్తి

రాబోయే రోజుల్లో పాలమూరు జిల్లా మరో కోనసీమ కాబోతుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం కొస్గి, మక్తల్ పర్యటించి సాయంత్రం వనపర్తి జిల్లా కొత్తకోట లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపన చేశారు. మదనపూర్ లో 136 డబుల్ బెడ్ రూం ఇళ్లను దేవరకద్ర శాసన సభ్యులు ఆల వేంకటేశ్వర రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్ళ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకగా ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో స్వాగతం పలుకగా మంత్రి హరీష్ రావు నర్సింహ, అనంతమ్మ దంపతుల ఇంటికి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కొత్తకోటలో దేవరకద్ర కు సంబంధించిన 100 పడకల ఆసుపత్రి, కొత్తకోట లో 30 పడకల ఆసుపత్రి, కొత్తకోట మున్సిపాలిటీలో 12 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి ప్రసంగించారు. గడచిన తొమ్మిదేళ్లుగా కృష్ణ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి కృష్ణ నది నికర జలాల వాట పంచమని కేంద్ర ప్రభుత్వానికి డిమాండు చేయగా ఎట్టకేలకు ఈ రోజు కేంద్ర కేబినేట్ ద్వారా కృష్ణ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే కృష్ణా నదిపై ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని ఇక పాలమూరు రంగారెడ్డి కి నికర జలాలు వస్తాయని అప్పుడు ఉమ్మడి పాలమూరు లోని ప్రతి గుంట భూమికి సాగునీరు వచ్చి మరో కోనసీమగా మారబోతుందన్నారు. సంవత్సరం లోపల పాలమూరు రంగారెడ్డి కి కెనాల్ ఏర్పాటు చేసి ప్రతి గుంటకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 60 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని 9 సంవత్సరాల్లో చేసి చూపించమని అన్నారు. వైద్య రంగాన్ని బలోపేతం చేయడం వల్ల నేడు పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి లోనే అన్నిరకాల వైద్యం చేయించుకుంటున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర శాసన సభ్యులు ఆల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర కు 100 పడకల ఆసుపత్రి, కొత్త కోటకు 30 పడకల ఆసుపత్రి కి నేడు శంఖుస్థాపన లు చేయడమే కాకుండా దేవరకద్ర కు డయాలసిస్ సెంటర్ మంజూరు అయ్యిందని తెలిపారు. మసనపూర్ లో 136 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేవరకద్ర నియోజకవర్గానికి అడిగినన్ని నిధులు ఇవ్వడం జరిగిందని అందుకే నియోజక వర్గంలో ఇంత అభివృద్ధి సాధ్యమైంది అన్నారు. ప్రతి గ్రామానికి బి.టి. రోడ్లు, రెండు మున్సిపాలిటీలు చేసుకొని ఒక్కో మున్సిపాలిటీకి 40 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. రూ. 250 కోట్ల వ్యయంతో రెండు వాగుల పై చెక్ డ్యాము లు నిర్మించుకొని 98 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి కెనాల్ పూర్తి అయితే మరో 60 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందన్నారు. తన నియోజకవర్గానికి అడిగినన్ని నిధులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, మంత్రి హరీష్ రావు కు ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేసిన నాయకుడు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు అని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్, లబ్దిదారులు కు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఐడిసి. చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, మహబూబ్ నగర్ జడ్పి చైర్మన్ స్వర్ణ సుధాకర్, స్పోర్ట్స్ మాజీ చైర్మన్ వేంకటేశ్వర రెడ్డి, వేర్ హౌజ్ కార్పొరేషన్ చైర్మన్ రజనీ, జడ్పీటిసిలు, ఎంపిపిలు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



### బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు

మదనాపురం : సొంతింటితో పేద ప్రజల కండ్లలో ఆనందాలు నింపడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారని తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావ్ అన్నారు.మదనాపురం పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 6కోట్ల90లక్షలతో నిర్మించిన 136 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బుధవారం నాడు పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, టిఎస్ఎండిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఇండ్ల యజమానులను పలుకరించి,కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రత్యేక చొరవ తీసుకొని ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన స్థానిక సర్పంచ్ రామ్ నారాయణను అభినందించారు.అంతకు ముందు మహిళలు బతుకమ్మలు,కోలాటాలతో మంత్రికి స్వాగతం పలుకగా సర్పంచ్ రామ్ నారాయణ వినాయకుని జ్ఞాపికను నాయకుల సమక్షంలో అందజేసి శు



భాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ రామ్ నారాయణ, ఎంపీడీఓ నాగేందర్,పంచాయతీ రాజ్ అధికారులు, నాయకులు,ఇండ్ల లబ్ధిదారులు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.







### ప్రజల కేంద్రంగా బీఆర్ఎస్ పాలన: హరీష్ రావు

**ఆత్మకూర్ :** మక్తల్ నుండి.. మక్తల్ పట్టణంలో బుధవారం మక్తల్ ప్రగతి సభ నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సభ ప్రాంగణానికి వచ్చారు. ఈ సందర్భంగా పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన ,కేజీబీ పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణానికి సంబంధించి ప్రారం భోత్సవాలు, కన్మ నూరు ,ఓబులాపురం, గుడిగండ్ల , కర్నె గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్ల శిలా ఫల కాలకు లకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రాంతంలో నీళ్ల లేక ప్రజలు చాలా ఇబ్బంది పడే వారిని, ఎవ్వరు ఇవ్వలేదని, ప్రస్తుతం బి.ఆర్.ఎస్. ప్రభుత్వం రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది ఆయన గుర్తు చేశారు .ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి 150 పడకల ఆసుపత్రిని 34 కోట్ల రూపాయలతో నిర్మించే తలపెట్టిన ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు అంతకుముందు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,సుచరిత, రాజేందర్ రెడ్డి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయి చంద్,తదితరులు మాట్లాడారు .అనంతరం దళిత బందు లో వచ్చిన లబ్దిదారులకు చెక్కుల పంపిణీ, బీసీ బందు వారికి చెక్కుల పంపిణీ గొల్ల కురుమలు గొంగడి, గొర్రె పిల్లతో హరీష్ రావును సన్మానించారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి వివిధ జడ్పీటీసీలు ,ఎంపీటీసీలు ,ఎంపిపి లు, ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

## వనపర్తిలో ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

- దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు
- అభిమానుల రక్తదాన శిబిరం



నవ తెలంగాణ - వనపర్తి

రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం వనపర్తి జిల్లాకేంద్రంలో ఘనంగా జరిగాయి. మంత్రి క్యాంపు కార్యాలయం అభిమానులు, కార్యకర్తలతో నిండిపోయింది. తిరుపతి నుండి వచ్చిన వేద పండితులు మంత్రి దంపతులను ఆశీర్వదించారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన 55 మందికి మంత్రి సతీమణి వాసంతమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డిలు ప్రశంసాపత్రాలు, 35 మంది విద్యార్థినులకు పరీక్షల ప్యాడ్ లు అందజేశారు. జన్మదినం సందర్భంగా సింగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ తరపున వనపర్తి మండలానికి చెందిన బిచ్చాలి, సాలమ్మ, దేవమ్మ, శ్రీరంగాపూర్ మండలానికి చెందిన సాధిక్ లకు మంత్రి త్రిచక్ర వాహనాలను అందించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో ఉదయం పార్టీ కార్యకర్త ఎల్ రెడ్డి రూపందించిన జన్మదిన ప్రత్యేకగీతాన్ని మంత్రి ఆవిష్కరించారు. రాత్రి చిట్యాల అనాథాశ్రమంలో 70 మంది పిల్లలకు అభిమానులు భోజనం సౌకర్యం కల్పించారు.చింతల హనుమాన్ దేవాలయం, శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ కార్యకర్త ఎల్ రెడ్డి రూపొందించిన జన్మదిన ప్రత్యేక గీతం ఆవిష్కరించారు.





## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలి: సీఐటీయూ



నవ తెలంగాణ- వనపర్తి

న్యాయమైన ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మర్రికుండలో ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె బుధవారానికి 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, చర్చలకు పిలవాలని ప్రభుత్వానికి ఏ కోశానా లేకపోవడం బాధాకరమన్నారు. ఆశ వర్కర్ల సమ్మె చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా ప్రభుత్వ తీరుందని ఎద్దేవా చేశారు. ఆశా వర్కర్లు కోరుతున్నది ఫిక్స్ వేతనము 18 వేల రూపాయలు ఇవ్వాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు, ప్రమాద బీమా సౌకర్యము 5 లక్షల రూపాయలు టి ఏ లు డి ఏ లు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని అడుగుతున్నారన్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వము స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాయకులు సునిత , బుచ్చమ్మ, బాల కిస్తమ్మ ,భాగ్యమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ :** కేంద్రంలో ఆశ వర్కర్ల సమ్మె 10 వ రోజులు సమ్మెలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ ,ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి ,సాధనలి మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా, మోటార్ లైను, గడియారం చౌరస్తా, సిటి కాంప్లెక్స్, మల్లికార్జున చౌరస్తా, మెట్టుగడ్డ,ప్రాంతాలలో భిక్షాటన నిర్వహించారు .ప్రభుత్వానికి ఇక్షాటన చేస్తూ నిరసన తెలిపితే నాన్న చలనం వస్తుందన్నారు. ప్రభుత్వానికి ఖజానా లేదని మేము ఖజానాను భర్తీ చేస్తామని ఆశ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేశారు. లేనియెడల మంత్రుల ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు లిఈ కార్యక్రమంలో ,టౌన్ నాయకులు జి రాజ్ కుమార్ టౌన్, అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ భాగ్య పద్మ ఆశ వర్కర్స్ నాయకురాలు సునీత, లక్ష్మి ,సౌజన్య ,చంద్రలేఖ, నాగలక్ష్మి ,మల్లేశ్వరి తదితరులులి పాల్గొన్నారు.

### బాచారం హై లెవెల్ కెనాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**పెద్దకొత్తపల్లి :**మండల పరిధిలోని 5 గ్రామాలైన బాచారం, చిన్న కారపాముల, యాపట్ల ,పెద్దకొత్తపల్లి, మారెడుమన్ దిన్నే గ్రామాలకు16.8 కిలోమీటర్ల మేర 5,899 ఎకరాలకు సాగునీరు అందించే బాచారం హై లెవెల్ హై లెవెల్ కెనాల్ నిర్మాణానికి బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు .కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరిక

**పెద్దకొత్తపల్లి :** సిఎం.కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసే టిఆర్ఎస్ పార్టీలోకి వలసల వెలువ జోరందుకుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి అన్నారు. గురువారం మండలం పరది లోని మారెడుమన్ దిన్నే గ్రామ సర్పంచ్ సునీత శ్రీకృష్ణ చారితో పాటు 150 మంది మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి గా బండారి శ్రీలత



నవ తెలంగాణ- వనపర్తి

వనపర్తి కోర్టులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బండారి శ్రీలత బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గత కొంతకాలంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పోస్టు ఖాళీగా ఉండడంతో ఆ పోస్టుకు ఇక్కడే పనిచేస్తున్న మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ రవికుమార్ ను బదిలీ చేయగా ఖాళీ అయినా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పోస్టుకు ఇటీవల హైకోర్టు భండారు శ్రీలత కు పోస్టింగ్ ఇచ్చింది, దీంతో ఆమె ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన బండారు శ్రీలతను బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు, అలాగే కోర్టు సిబ్బంది కోటేశ్వర్ రెడ్డి, విజయబాబు , తదితరులు సన్మానించారు.

## వీపనగండ్ల ఎంపీ ఓ దారుణ హత్య

**వనపర్తి రూరల్ :** వనపర్తి జిల్లా పరిధిలోని మర్రికుంటలో బుధవారం నాడు మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో వీపనగండ్ల ఎంపీ ఓ బద్రి నాయక్ దారుణ హత్యకు గురయ్యాడు. పట్టపగలే అందరు చూస్తుండగా ఆయనను దారుణంగా హత్య చేశారు. ఇదంతా అన్నదమ్ముల కు సంబంధించిన భూతగాదాలే కారణమని స్థానికుల సమాచారం.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు

**వీపనగండ్ల :** మండలంలోని ఆయా గ్రామాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు చేశామని తహసీల్దార్ వరలక్ష్మి పేర్కొన్నారు. బొల్లారం గ్రామానికి 4, గోపాల్ దీన్నే 3, గోవర్ధనగిరి 2, కల్వరాల 5, కొర్లకుంట 2, నాగర్ల బండ తండా ఒకటి, పుల్గర్ చర్ల 3 సంపత్ రావు పల్లి ఒకటి, సంగి నేనిపల్లి 4, తూముకుంట ఒకటి, వల్లభాపురం 3, వీపనగండ్ల ఒకటి మంజూరు కావడం జరిగిందన్నారు. త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఓటర్ల తుది జాబితా విడుదల

- జిల్లా ఎన్నికల అధికారి పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో మొత్తం 6,87,595 మంది ఓటర్లు ఉన్నట్లు తుది జాబితాలో ఓటర్లుగా ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కీలక ఘట్టం పూర్తయ్యింది. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికలకు అతి ముఖ్యమైన ఓటర్ల తుది జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం సాయంత్రం విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. రెండు నెలలుగా ఓటర్ల జాబితా సవరణకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చిందని, కొత్త ఓటర్ల నమోదుతో పాటు డూప్లికేట్, డబ్లింగ్ ఓట్లను తొలగించాలని నిర్ణయించిందన్నారు. అంతే కాకుండా ఓటర్లు తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవడానికి, వేరే నియోజకవర్గానికి బదిలీ చేసుకోవడానికి కూడా అవకాశం ఇచ్చిందన్నారు. ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడంతో తాజాగా ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.



## బతుకులు మారాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి : ఎమ్మెల్యే

**ఊరుకొండ :** తెలంగాణ రాష్ట్రంలో మన బతుకులు మారాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద ఎంపీపీ బక్క రాద్ధజంగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, బతుకమ్మ చీరలు, గ్రామీణ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి, కో ఆప్షన్ ఖలీల్ పాషా, ఎంపీటీసీలు గోపాల్ గుప్తా, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, తాసిల్దార్ చెన్న కిష్టన్న, ఎంపీడీవో ప్రభాకర్, మండలంలోని వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బయలుదేరిన అంగన్వాడి ఉద్యోగులు

**తెలకపల్లి :** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంగన్వాడి ఉద్యోగులు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లినట్లు రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్ తెలిపారు. మొదట మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగులు ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ బయలుదేరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు కార్యదర్శి డి.చంద్రకళ, అంగన్వాడి ఉద్యోగుల మండల అధ్యక్షురాలు జహీరా బేగం, ప్రభావతమ్మ, సుకన్య, అక్బరి, విద్యావతి, సులోచన, శ్రీలత, సుగుణ, అలివేలు పాల్గొన్నారు.

**వంగూరు :** చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల అంగన్వాడీలు బయలుదేరారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద జరిగిన బహిరంగ సభకు మండలం నుండి అంగన్వాడీ టీచర్స్, ఆయాలు వెళ్లారు. చలో హైదరాబాద్ తరలి వెళ్లిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షు రాలు అనసూయ, మండల కమిటీ సభ్యులు ఉమారాణి, అరుణమ్మ, అలివేల మ్మ, మంజుల, అనిత, పద్మ, సూర్య, మమత, వెంకటమ్మ, నిర్మల, ఊర్మిళ, సత్తెమ్మ, మాధవి, ముని, అనిత పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి



**తాడూర్ :** రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాడూరు మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమ్మె శిబిరాన్ని కొమ్ము భరత్ సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఫిక్స్ వేతనం రూ.16వేలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాల సమ్మె పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం అయిన ఖండించారు. తక్షణం ఇప్పటికైనా ఆశల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఆశాలు చేసే ప్రత్యక్ష ఆందోళనకు ప్రభుత్వ పూర్తి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు లక్ష్మణ్, ఆశా వర్కర్లు పుష్ప, రామచంద్రమ్మ సుమతి, జ్యోతి పాల్గొన్నారు.

**ఊరుకొండ :** గ్రామాల్లో ప్రతినిత్యం వెట్టి చాకిరి చేస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి.. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మద డిమాండ్ చేశారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన 10వ రోజు సమ్మెలో భాగంగా ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలో వీధి వీధి తిరుగుతూ భిక్షాటన చేపట్టారు. ఆశా వర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ మండల నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ప్రభావతి, నర్మద, పుష్ప, నిర్మల, జయమ్మ భాగ్య, అమృత, మనెమ్మ, రాణి, వెంకటమ్మ, బాలమణి, మంజుల, జానకమ్మ జంగమ్మ, సరస్వతి, సుజాత, చంద్రకళ, రాధ, పద్మ, భాగ్య, నాగమణి, చెన్నమ్మ పాల్గొన్నారు.

ప్రతినిత్యం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సంక్షేమం కోసం వెట్టిచాకిరి చేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఊరుకొండ మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డికి వివిధ న్యాయమైన డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని మండల ఆశా కార్యకర్తలు అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆశా కార్యకర్తల సమస్యలను, ఈ న్యాయమైన డిమాండ్లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## 'పార్టీ కోసం పనిచేసిన వారికి టికెట్ ఇవ్వాలి'



**కల్వకుర్తి :** నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలో బుధవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో పార్టీ ఇబ్బందికర పరిస్థితిలో ఉన్న సమయంలో కార్యకర్తలు అందర్నీ కూడగట్టి వారిలో మనోధైర్యం నింపామన్నారు. కొత్తగా వచ్చిన వారికి పార్టీ టికెట్ ఇచ్చి పార్టీని నమ్ముకున్న వారికి ద్రోహం చేయవద్దని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఏనాడు పార్టీ జెండా మోయని వ్యక్తులకు పార్టీ టికెట్ ఇస్తే సహించేది లేదన్నారు.

## మహిళల గౌరవం అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ

**తెలకపల్లి :** మహిళల సంక్షేమం గౌర వం అభివృద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో మహిళలకు, బతుకమ్మ, దసరా కానుకగా పంపిన బతుకమ్మ చీరలను వారు గ్రామ సర్పంచ్ సి.వెంకట్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ మురళీమోహన్, ఎంపీ ఓ వెంకట్, ఆర్ఐ శ్రీనివాసరావు, ఎపియం నిరంజన్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి అనిత, వివోఏ అనిత పాల్గొన్నారు.

## టీఎస్పీఎస్సీ బోర్డు ప్రక్షాళన చేయాలని నిరసన

**కల్వకుర్తి :** టిఎస్పిఎస్సి బోర్డు ప్రక్షాళన చేయాలని కోరుతూ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక నాయకులు రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షలు రద్దు కావడం దేశ చరిత్రలో ఎక్కడ చూడలేదన్నారు. టీఎస్పీఎస్సీ ఏ ఒక్క పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించడం లేదని ఆయన మండిపడ్డారు. బోర్డును మొత్తం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రూప్-1 బాధితులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టిఎల్ఎఫ్ నాయకులు, సదానందం గౌడ్, సత్యం, యాదయ్య, మొగులయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, యుటీఎఫ్ సీనియర్ నాయకులు ఏపీ.మల్లయ్య, బీజేపీ నాయకులు నరసింహ, సీపీఐ నాయకులు పరుశురాములు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులు కొత్త, రెన్యువల్ సదరం క్యాంప్

**కందనూలు :** జిల్లాలోని దివ్యాంగులు కొత్త, రెన్యువల్ సదరం సర్టిఫికెట్ పొందేందుకు ఉదయం 10.30 గంటల నుంచి మీ సేవలో రూ.35 చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి తెలిపారు. స్లాట్ బుకింగ్ తర్వాత ఆయా కేటగిరీల వారికి కేటాయించిన తేదీ ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శారీరక వికలాంగుల సదరన్ క్యాంపు అక్టోబర్ 12, 17, 26, 31 తేదీల్లో, వినికిడి లోపం గల వారికి, కంటి చూపు లోపం గల వికలాంగులకు 11వ తేదీన, మానసిక వికలాంగులకు 9, 16 తేదీల్లో సదరం క్యాంపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సదరం క్యాంపుకు హాజరయ్యేందుకు అక్టోబర్ 5న మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకుని ఆ తేదీల ప్రకారం సదరం క్యాంపుకు హాజరు కావాలని కోరారు. క్యాంపుకు వచ్చేటప్పుడు స్లాట్ బుక్ చేసుకున్న రసీదుతో పాటు మీ సేవాలో ఇచ్చిన పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఇది వరకు ప్రభుత్వ ఆస్పత్రిలో చూపించిన మెడికల్ రిపోర్ట్స్, ఎముకల సమస్యలకు సంబంధించిన వారు ఎక్స్ రే, స్కానింగ్, కంటి, చెవు దివ్యాంగులు ప్రభుత్వ ఆస్పత్రిలో చూపించిన మెడికల్ రిపోర్ట్స్, ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో పాటు పక్షవాత దివ్యంగులు ఎమ్మారై, సిటీ స్కానింగ్ రిపోర్టులు ఒరిజినల్, జిరాక్స్ కాపీలు తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. ఇది వరకు సదరన్ క్యాంపు సర్టిఫికెట్ పొంది ఉంటే అట్టి జిరాక్స్ కాపీని తప్పకుండా తీసుకురావాలని సూచించారు.

# అధికార పార్టీకి ఎదురుగాలి

- ఎమ్మెల్యే వ్యవహార శైలే ప్రధాన కారణం
- మండలంలో మారనున్న రాజకీయ సమీకరణాలు
- ప్రజల చూపు కాంగ్రెస్ వైపు

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సొంత అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే కిందిస్థాయి నాయకులు, మండలస్థాయి నాయకులు వివిధ మండలాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే వ్యవహార శైలిపట్ల ఉడుదుడుకుడు మాటలతో అసంతృప్తిగా ఉన్న కొందరు నేతలు కొన్ని నెలల నుంచి అధికార పార్టీకి దూరంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రజలు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యేతో అసంతృప్తిగా ఉన్న కిందిస్థాయి లీడర్లలో కదిలికలు మొదలయ్యాయి. వారం రోజులుగా చర్చా వేదికగా ఏర్పాటు చేసుకొని నాయకులు సమిష్టిగా చర్చించుకుని ఏకతాటి నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంకా అసంపూర్తిగా ఉన్న నేతలు ఎవరు అనే విషయంపై ఆరా తీస్తున్నారు. మండల స్థాయి అధికార పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక సర్పంచులు, మాజీ సర్పంచులు, ఒకరినొకరు అందర్నీ కలుపుకొని సమూహంగా సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులపై వారి అభిప్రాయాలు తెలుసుకునే పనిలో మండల స్థాయి లీడర్లు సమాలోచనలు చేస్తున్నారు. ఉప్పునుంతల మండలంలో రెడ్డి వర్గానికి చెందిన నాయకుల వల్లే అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అని మండలంలో, గ్రామస్థాయిలలో ప్రజలు చర్చించుకునేవారు. కానీ ఎమ్మెల్యేగా బాలరాజు గెలిచిన తర్వాత రెడ్డి వర్గానికి చెందిన ముఖ్య నేతలను దూరం పెడుతూ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడు. కొన్ని నెలలుగా మౌనంగా ఉన్న ముఖ్య నేతలు ఇప్పుడున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గంటల తరబడి ముమ్మరంగా చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అసంతృప్తిగా ఉన్న నేతలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నట్లు కాంగ్రెస్ మండలస్థాయి లీడర్లు, కార్యకర్తలు, ప్రజలు నలుగురు కూర్చున్న చోట కాంగ్రెస్ ప్రభుత్వం వస్తది అని చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ మండలంలో గత మూడు నెలల నుండి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వరుసగా చేరికలు కొనసాగాయి. పెనిమెళ్ళ, సీబీ తాండ, రాయిచెడు, సదగోడు, కోరటికల్లు, తాడూరు గ్రామాల నుండి వందల సంఖ్యలో కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.




### కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం..



తుక్కుగూడ బహిరంగ సభకు ప్రజలు నుంచి అధిక సంఖ్య లో ఇష్ట పూర్తిగా తరలివచ్చారు. సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలలో, ప్రజలలో మరింత జోష్ పెరిగిం దని వివిధ పార్టీల నాయకులే చర్చించుకున్నారు. రానున్న వారం రోజులలో మండలంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయి. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం.

- కట్ట అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**కందనూలు :** గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జీడీఎస్ జేసీఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్కరోజు సమ్మెలో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ సబ్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీకాంత్ మాట్లాడుతూ 2016లో గ్రామీణ తపాలా ఉద్యోగుల పని పరిస్థితులు వేతనాల పరిశీలన కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ అమలు పరచకుండా డిపార్టుమెంట్ కేంద్ర ప్రభుత్వం కావాలని గ్రామీణ తపాలా ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ రకాల తపాలా సేవలతో పాటు ఆసరా పెన్షన్ డబ్బులు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు ఏఈపీఎస్ ద్వారా మినీ ఏటీఎంలా ప్రజల అవసరాలకు గ్రామీణ ప్రాంతాలలో డబ్బులు అందజేస్తున్న తమను కేవలం 4, 5గంటలే పని చేస్తున్న ఉద్యోగులుగా గుర్తిస్తూ తమకు తీరని అన్యాయం చేస్తున్నారని, జీడీఎస్‌లకు 8గంటల పని, పెన్షన్ తో సహా అన్ని రకాల ప్రయోజనాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కమిటీ రిపోర్ట్‌లో సూచించిన విధంగా సీనియర్ జీడీఎస్‌లకు 12, 24, 36 సంవత్సరాలకు సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ఆర్థికపరమైన ఉన్నతిని కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు గ్రాట్యూటి 5లక్షలకు పెంచాలని, పెయిడ్ లీవ్స్ 180 రోజులకు దాచుకొని నగదుగా మార్చుకుని సౌకర్యం కల్పించాలని జీడీఎస్ వారి కుటుంబ, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కమిటీ రిపోర్ట్ చేసిన విధంగా బంచింగ్ విధానాన్ని అమలు చేయాలని, ఎస్‌డీబీఎస్ కాంట్రిబ్యూషన్ 10శాతం, వార్త మరో 10 శాతం కాంట్రిబ్యూషన్ డిపార్ట్‌మెంట్ జమ చేసి తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రెగ్యులర్ జీడీఎస్ సెలవు పెట్టినపుడు వర్క్ లోడ్‌తో సంబంధం లేకుండా సబ్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని, ఇన్సెంటివ్ విధానాన్ని రద్దుచేసి ఐపీపీబీ, ఆర్‌పీఎల్ఐ, పీఎల్ఐ, ఎన్ఆర్ఈజీఎస్, అన్ని రకాల సేవింగ్ పథకాలను పనిభారంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.





**అచ్చంపేట :** గ్రామీణ ప్రాంతాల్లో తపాలా శాఖలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జీడీఎస్ జేసీఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్కరోజు సమ్మెలో భాగంగా బుధవారం అచ్చంపేట్ సబ్ ఆఫీస్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు కిష్టయ్య గౌడ్, రఘు, నవీన్, వినోద్, సోమ్లు నాయక్, పర్వతాలు, రాము నాయక్, దాస్య నాయక్, పవన్, జానీ బాబా ఉన్నారు.

**తెలకపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లో తపాలాశాఖలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐజీడీఎస్‌యు తెలంగాణ సర్కిల్ ఉపాధ్యక్షులు జి.శంకరయ్య అన్నారు. దేశవ్యాప్తంగా జీడీఎస్ జేసీఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక్కరోజు సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక ఉప తపాల కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీపీఎంలు రాములు, రమాదేవి, వెంకటమ్మ, మౌనిక, అనిత, నఫీజ్ బేగం, మల్లేష్, శివకుమార్, శివ, ఏబీపీఎంలు రాములు, శ్రీకాంత్, మనోహర్, బాల్ చెన్నయ్య, సాంబయ్య, కృష్ణయ్య శ్రీధర్ పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకత పాటించాలి : ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను లబ్దిదారుల ఎంపికలు అధికారులు పారదర్శకత పాటించి లబ్దిదారుల ఎంపికలు జరపాలని అప్పుడే అధికారులు ప్రజల మెప్పులు పొందుతారని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ రైతులకు వచ్చే సబ్సిడీని అందిస్తున్నామని తెలుపగా దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం మాట్లాడుతూ ప్రతిదీ ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకుల కనుసనల్లో జరుగుతుందని నిజమైన లబ్దిదారులు లబ్దిని పొందడం లేదని పచ్చ నిర్ణయంతో ఇస్తూ ఉన్నారని ఆయన ఆరోపించారు. అధికారి మాట్లాడుతుండగా పల్లి సర్పంచ్ చిన్నయ్య అడ్డుకొని ఎస్సీలకు ప్రభుత్వం ఉచిత కరెంటు ఇస్తుందన్నారంటూ మీటర్ లేకుండా బిల్లులు వసూలు చేస్తున్నారని ఇదెక్కడి అన్యాయమన్నారు. ప్రభుత్వం ఎస్సీలకు 100 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తుందని ఎస్సీ లందరూ బీద వారే కావున పొట్టకూటి కోసం కూలికి వెళ్లి సాయంత్రం వస్తారని వారికి కరెంటు కాలేదు ఉండదని బిల్లులు మాత్రం 100లో వేళల్లో వస్తున్నాయని, ఇకపై ఎస్సీలపై కరెంటు బిల్లు భారం మోత పడుతుందని ఆయన అధికారిని నిలదీశారు. పశు వైద్యాధికారి అధికారి మధు మాట్లాడుతుండగా వెన్నచర్ల ఎంపిటిసి, చంద్రకళ సర్పంచ్ బాల్‌నరసింహ, సాతపూర్ ఎంపిటిసి వెంకటయ్యలు అడ్డుపడి మండలానికి ఎన్ని యూనిట్ల గొర్రెలు వచ్చాయని పంపిణీ ఎన్ని యూనిట్లు చేశారని, ఎంపిక ఏ పద్ధతిలో చేశారని పశు వైద్యాధికారిని నిలదీశారు. పై అధికారులకే తెలుసని పశు వైద్యాధికారి మధు సమాధానం చెప్పగా ఎంపీపీ ఆగ్రహంతో మండలానికి ఎన్ని యూనిట్లు వచ్చాయో చెప్పడం లేదని ఇట్లు పంపిణీ చేశారు. సరిగా చెప్పడం లేదని పంపిణీలో అవకతవకలు జరిగినాయని గతంలో మీకు వివరణ ఇచ్చిన పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యమని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన గొర్రెలను లబ్దిదారులకు డిప్పు పద్ధతి ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు వచ్చే విధంగా చూశామని, రెండో విడతలో వచ్చిన గొర్లను ఒక పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని లబ్దిదారులకు ఇచ్చామని, అది రాజకీయ నాయకుల జోక్యంతో అధికారుల మెప్పుకోసం లబ్దిదారుల ఎంపిక జరిగిందని, ఇలాంటివి జరిగితే సహించేది లేదని మేము కూడా ప్రజల ద్వారానే ఎన్నుకోబడ తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, వైస్ ఎంపీపీ, సర్పంచులు సత్యం, కాదా బాలస్వామి, చిన్నయ్య, ఎంపీటీసీలు రవికుమార్ వెంకటయ్య, అధికారులు వైద్యశాఖ నుంచి బాలాజీ సింగ్, ఎంఈఓ చంద్రుడు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు అరుణ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి : మంత్రి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవత ఆలయాన్ని బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిలు ప్రారంభించారు. దేవాదాయ శాఖ అధికారులు, నూతన పాలకమండలి ప్రతినిధులు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి పూర్ణకుంభంతో, మేళ తాళాలతో స్వాగతం పలికారు. వారినీ శాలువాలతో సన్మానించారు. మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మైసమ్మ దేవతను దర్శించుకున్నారు. పూజారులు పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ ఈ ఆలయాన్ని రెండు కోట్ల 35లక్షల వ్యయంతో నిర్మించారన్నారు. ఈ ఆలయాన్ని ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. పాలక మండలి సభ్యులు, దాతల ద్వారా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కోల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి.నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్. మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, ఎంపీటీసీలు ప్రతాప్ రెడ్డి, రామచంద్రయ్య, యాపట్ల ఉపసర్పంచ్ అజయ్ కుమార్ గండు శేఖర్, సోమిశెట్టి రాజశేఖర్ పాల్గొన్నారు.

## 6న జిల్లాలో 4 ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు

ఈనెల 6న జిల్లాలోని 4 నియోజకవర్గాల నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తిలోని 4 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులచే ప్రారంభించనున్నట్లు డీఈఓ గోవిందరాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నాగర్‌కర్నూల్ మండల కేంద్రంలోని సంజయ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో 121 విద్యార్థులకు, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో అచ్చంపేట బాలికల ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు, కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంట్లవెల్లి మండలంలోని కొండూరు ప్రాథమిక పాఠశాలలో 150 మంది విద్యార్థులకు, కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండ మండల కేంద్రంలోని వెల్దండ ప్రాథమిక పాఠశాలలో 150 విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకంతో విద్యార్థులకు అల్పాహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. మండల విద్యాధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించి శుక్రవారం అక్టోబర్ 6వ తేదీన విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను అధికారులను ఆహ్వానించి, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు టిఫిన్ చేయకుండా ఇంటి నుండి ఆకలితో వచ్చే విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం కార్యక్రమం విద్యార్థుల ఆకలి తీరనుందని, జిల్లా వ్యాప్తంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో అక్టోబర్ 24వ తేదీ నుండి ముఖ్యమంత్రి అల్పాహార కార్యక్రమం అమలు కానున్నట్లు ఆయన తెలిపారు.





## పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నలా సీఎం బతుకమ్మ చీరలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కందనూలు

పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నలా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు కానుకగా ఇస్తున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో సాయి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా పండగ కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నలా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలను కానుకగా అందజేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా అన్ని మతాల వారికి సీఎం కేసీఆర్ ప్రోత్సాహకాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డలకు చీరలను 287 రకాల డిజైన్లతో పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సంక్షేమ పథకాల రూపకల్పన, అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. బతుకమ్మ పండుగకు చిరుకనుకగా తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీ చేపడుతోందన్నారు. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తున్నదని కొనియాడారు. బతుకమ్మ సందర్భంగా ఆడబిడ్డలకు చీరలను కానుకగా అందించడతో పాటు నేతన్నలకు ఉపాధి భరోసా కల్పించాలనే ద్విముఖ వ్యూహంతో ప్రభుత్వం ప్రతీ ఏటా చీరల పంపిణీ చేపడుతోందన్నారు. బతుకమ్మ చీరల తయారీ కోసం ప్రభుత్వం ఎన్నో కోట్లు ఖర్చు చేసిందన్నారు. బతుకమ్మ చీరలు అందుకున్న ఆడబిడ్డలు సీఎం కేసీఆర్‌కు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ , మండల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని మండలాలకు సంబంధించిన 90మంది లబ్దిదారులకు రూ.45లక్షల మేర మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సాయం పొందేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తున్నదని చెప్పడానికి నాగర్‌కర్నూల్ నియోజకవర్గమే నిదర్శనమన్నారు. గత ఏడేళ్లుగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎంతో మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల, ఎల్ఓసీల రూపంలో పేదలకు అందజేశమన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, గతంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అంటే ఎవరికి తెలియని పరిస్థితి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అనేకమంది పేద ప్రజలు డబ్బులు లేక దవాఖానల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, కాగా రాష్ట్ర ప్రభుత్వం అలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద ప్రాణాలను రక్షిస్తుందన్నారు. చెక్కులను వెంటనే తమ బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు.

## బీఆర్ఎస్‌లోకి చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**గట్టు :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోగట్టు మండల పరిధిలోని మిట్టదొడ్డి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు బెల్లంకొండ వీరేష్ శెట్టి ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి బుధవారం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుచుట కు బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ , బీఆర్ఎస్ సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట్రాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- 5 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి
- జిల్లా అధ్యక్షులు బీచుపల్లి



**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

గత 15 సంవత్సరాలుగా ఎలాంటి భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో ప్రజలకు సేవలు అందిస్తున్న 104 ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బీచుపల్లి ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా బీచుపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 104 ఉద్యోగులు 2008 సంవత్సరం నుంచి డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ , రోస్టర్ పాయింట్ పద్ధతిలో జీవో నెంబర్ 1636, మెమో నెంబర్ 20639ల ప్రకారం పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులు , సెక్యూరిటీ గార్డులు దాదాపు 1350 మంది విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో ప్రజలకు సేవలు అందిస్తు న్నామని, తమను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని కోరారు. 2021 సంవత్సరం అక్టోబర్ నుంచి 104 వాహనాలను ప్రభుత్వం పూ ర్తిగా నిలిపివేసిందని, ఆ సందర్భంగా 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఉద్యోగులను పీహెచ్‌సీ, సీహెచ్‌సీ ఏరియా హాస్పిటల్ లో టీ.హబ్ సెంటర్లలో రీ - డిప్లై చేసిందని తెలిపారు. ఉద్యోగులు కరోనా సమయంలో కూడా మూడు వేవ్‌ల లో ప్రజలకు పూర్తిగా సేవలందించారని, రెగ్యులరైజేషన్‌కు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం ఉద్యోగులకు స్లాబుల పద్ధతిన వేతనాలు చెల్లించడంతో తీవ్రంగా నష్టపోతున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. రిలే నిరాహార దీక్షలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ దీక్షలకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడుతూ 104 ఉద్యోగులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే పనిచేస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం ఏజెన్సీల ద్వారా చెల్లించడంతో సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. తక్షణమే ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా ఉద్యోగుల ఖాతాలో ట్రెజరీ ద్వారా వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు చందు, శ్రీహరి, శివకుమార్, బాలరాజు, మణికంఠ, అతిక్ అహ్మద్, ఆంజనేయులు, శేఖర్, బాలచందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దు చేయాలి

- ఎమ్మెల్యేకు సమగ్ర నివేదిక అందజేసిన నాయకులు



**జోగులాంబ గద్వాల :** గద్వాల జిల్లా కేంద్రంలో జరిగినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో సీపీయస్ రద్దు - పాత పెన్షన్ పునరుద్దరణ చేయడంపై గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సత్వరమే సీపీఎస్ రద్దుకు కృషి చేయాలని గద్వాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి సీపీఎస్ యూనియన్ రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు, జిల్లా అధ్యక్షులు వడ్డే నాగరాజు , జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్‌లు కోరారు. బుధవారం సీపీఎస్ రద్దు ,పాత పెన్షన్ విధానం అమలుపై అన్ని వివరాలతో కూడిన నివేదికను ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము , ఉద్యోగి కంట్రీబ్యూషన్లు కలిపి ప్రస్తుతం ఎన్పీఎస్ ట్రస్టులో జమైన పెన్షన్ నిధి మొత్తం రూ.16,500 కోట్లు ఉంటుందన్నారు. సీపీఎస్ రద్దుతో ప్రతి ఏడాది ఎన్పీఎస్ ట్రస్టులోకి వెళ్లే ఉద్యోగి కంట్రీబ్యూషన్, ప్రభుత్వ కంట్రీబ్యూషన్ ప్రస్తుతం రూ. 2000వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఏటా మిగులుతుందన్నారు. అంతేకాకుండా ఉద్యోగి సర్వీస్ పెరిగిన కొద్ది ఉద్యోగి కంట్రీబ్యూషన్ దానికి సమానంగా ప్రభుత్వం ఇచ్చే కంట్రీబ్యూషన్ కూడా పెరుగుతుందని గుర్తుచేశారు. భవిష్యత్లో ఇది ప్రభుత్వం పాత పెన్షన్ విధానంలో ఇచ్చే పెన్షన్ల కన్నా ఎక్కువ ఉండే అవకాశం ఉందన్నారు. సీపీఎస్ రద్దు పాత పెన్షన్ అమలు వలన ప్రభుత్వానికి ఇప్పటి కప్పుడు ఆర్థికభారం నయాపైసా ఉండదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.టీఎస్ సీపీఎస్ఈయూ రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ.. హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖాండ్, పంజాబ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పాత పింఛన్ అమల్లో ఉందని , సిక్కిం ప్రభుత్వం పాత పింఛన్ ఇస్తామని ప్రకటించిందన్నారు. అలాగే మన రాష్ట్రంలో కూడా రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపే సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా ప్రభుత్వం చొరవ చూపేలా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ, జిల్లా సహాధ్యక్షులు సాతార్ల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు సూర్య ప్రకాశ్ రెడ్డి, ఎల్ల స్వామి,శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు సుధాకర్, కొండాపురం ప్రతాప్,మున్సిపల్ రాజేష్,అగ్రికల్చర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లోకరాజ్, వివిధ మండల బాధ్యులు తిమ్మన్న, గజేంద్ర గౌడ్, ముస్తాక్, ఆంజనేయులు, ఏఈవో నరసింహ, మద్దిలేటి, రామాంజనేయులు గౌడ్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల భిక్షాటన



**ఉండవల్లి :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఆశా వర్కర్లకు న్యాయం జరుగుతుందని ఆశించిన నేటికీ వెట్టిచాకిరి తప్పా ఉద్యోగ భద్రత లేక తగిన జీతం లేక కుటుంబాలు గడపడం కష్టంగా మారిందని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆశా వర్కర్లు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని సమ్మె చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉద్యోగ భద్రత లేక కడుపుని కాల్చుకొని పనిచేసిన ప్రభుత్వం, అధికారులు గుర్తింపు ఇవ్వడం లేదని వాపోయారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు ఆశావర్కర్లను గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లను గుర్తించి సేవలు చేస్తున్న మమ్మల్ని పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల మండల అధ్యక్షురాలు అమలమ్మ , సుజాత, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి : అదనపు కలెక్టర్



**నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల**

రైతులు పండించిన పత్తిని 8శాతం తేమ మించకుండా నాణ్యత ప్రమాణాల ప్రకారం పత్తిని మిల్లుకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ 2023-24కు సంబంధించి ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో త్వరలో 2 సీసీఐ. కేంద్రాలు ఒకటి శ్రీ బాలాజి కాటన్ జిన్నింగ్ అండ్ పెస్సింగ్ మిల్లు గద్వాల రెండోది శ్రీవరసిద్ది వినాయక కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్లు, అలంపూర్ క్రాస్ రోడ్డు నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సీసీఐ ద్వారా పత్తి మద్దతు ధర రూ?7020/- పొందాలంటే రైతులు ఈ క్రింద సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రైతులు పండించిన పత్తిని 8శాతం తేమ మించకుండా నాణ్యత ప్రమాణాల ప్రకారం పత్తిని మిల్లుకు తీసుకురావాలని, పూర్తిగా ఆరిన పత్తిని , విడిగా (లూజ్ గా) అమ్మకానికి తీసుకురావాలని సూచించారు. దీంతో పత్తి నాణ్యత పెరుగడంతో పాటు రైతులు తమ సరుకును (పత్తిని) అమ్ముకొనడానికి నేరుగా (స్వయముగా) కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు. రైతులు తమ ఆధార్ ధృవీకరణ తప్పక చేయించుకోవాలని, ఆధార్ ధృవీకరణ తర్వాతనే సంబంధిత పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. రైతుల ఆధార్ కార్డ్, వారి వేలి ముద్ర ప్రామాణికం/ఫోన్ నెంబర్ ధృవీకరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ ప్రామాణీకరణ, రిజిస్ట్రేషన్ పూర్తి చేయబడిన పత్తి రైతుల వద్ద మాత్రమే సీసీఐ వారు పత్తిని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సీసీఐ. పత్తి రైతులకు చెల్లింపు నేరుగా 'ఏబీపీఎస్. పీఎఫ్ఎంఎస్.' ద్వారా వారి ఆధారికి లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాలోకి మాత్రమే జమ చేస్తుందని, ఇది ఆన్లైన్ ఇ-పేమెంట్ సిస్టం అని తెలిపారు. పత్తి రైతులందరూ తమ బ్యాంకు ఖాతాను ఆధార్ లింక్ చేసుకోవాలని అన్నారు. మరింత సమాచారం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా పత్తి పండించే ప్రతి రైతుకు చేరే విధముగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్ప, జిల్లా వ్యవసాయ అధికారి , గోవింద్ నాయక్, జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రవి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి పురుషోత్తం రెడ్డి, జిల్లా తూనికలు అండ్ కొలతలు అధికారి , జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్, విద్యుత్ డీఈ లక్ష్మన్ , జిల్లా ఫైర్ , సీసీఐ బ్రాంచ్ మేనేజర్, మహబూబ్‌నగర్, గద్వాల మార్కెట్ కమిటీ కార్యదర్శి నరసింహా, అలంపూర్ మార్కెట్ కమిటి కార్యదర్శి, కాటన్ మిల్లు ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్**

మన ఊరు.. మన బడి కార్యక్రమం ద్వారా నిర్మిస్తున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం గద్వాల మండలం వీరాపురం ప్రాథమిక పాఠశాల, ఇటిక్యాల మండలం ధర్మవరం జడ్పీ హైస్కూల్‌ను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదులు పరిశీలించి భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 6న ప్రారంభించే అల్పాహార కార్యక్రమాన్ని గద్వాల మండలం వీరాపురం ,ఇటిక్యాల మండలం ధర్మవరం జడ్పీ హైస్కూల్ లో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అల్పాహార కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సిరాజుద్దీన్ , ఎంపీడీవో రాఘవ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



**కొల్లాపూర్ :** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ప్రభుత్వ బాలికల పాఠశాలలో బుధవారం బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న చిరు కానుక బతుకమ్మ చీర అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంస్కృతి, సాంప్రదాయాలను రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని మతాల పండుగలను ఘన ంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఆడబిడ్డలకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను గ్రామాల వారీగా బతుకమ్మ చీరలను అధికారులు ఆడబిడ్డలు అందరికీ అందజేయాలని అన్నారు. మహిళలకు ముందస్తుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రీడలు, చదువు రెండింటికీ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని.. నిరంతరం శ్రమిస్తే విజయం వస్తుందని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందని, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులను ప్రోత్సహించడమే దీని ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే గద్వాల అభివృద్ధి సాధ్యం

**- జెడ్పీ చైర్ పర్సన్ సరిత**

**గట్టు :** తిరగబడదాం.. తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాయపురంలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ , జెడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ అందరి ఆధరాభిమానాలు పొందడం నా అదృష్టం అని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇచ్చి హస్తం గుర్తుకు ఓటు వేసి అధికారం కట్టా పెటాల్సిన అవసరం ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గట్టు ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దాడనికి నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా గుడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మించి ఎడారిగా ఉన్న పొలాలను పంటపొలాలు మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాయపురం గ్రామాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందో ఇక్కడి ప్రజలందరికీ తెలుసున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికలలో పోటీలో విజయం సాధించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,సత్యనారాయణ, అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణమూర్తి, మాబాషా, బ్లాక్ కాంగ్రెస్ షేక్ గౌశ్ బాషా,వెంకటస్వామి గౌడ్, ,తుమ్మలచెరువు ఎంపిటీసి నరిసింహులు, గోర్లఖాన్ దొడ్డి వీరన్న,నరసింహ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,,మాచర్ల లక్ష్మణ్, గురుపాద నాయుడు, రమేశ్, రమేశ్, సేదన్న, , బల్గెర బజరి, జయరామ్,ఆలూరు రవి, ఆంజనే యులు, మాజీ ఎంపిటీసి తిమ్మప్ప, గోవింద్, వెంకటేష్, జమ్మన్న, గోపాల్, రాజు లన్న, తిమ్మప్ప, దేవన్న, అని దుబ్బన్న, బలరాం, పరమేష్, శ్రీజు, అంజి , ఆంజనే యులు, మహేష్, నాగరాజు, అమ్మన్న, నలరెడ్డి, శరనప్ప, నరసింహులు, భాన నరసింహులు, వీరేశ్, ఇమ్మనేల్, తిరుమలేష్,వార్డ్ మెంబర్ కృష్ణ, అంజి,రాఘు, పెద్దపల్లి శివ,మల్లాపురం నరేష్, తిరుమలేష్,బజారన్న,శేఖర్ గౌడ్, రమేష్, వసంత్, అశోక్, బోయ తిమ్మప్ప, అంబన్న,మర్రెప్ప,ఎల్కూర్ తిమ్మప్ప,శేఖరయ్య, ఆనంద్ గౌడ్,తాన్యనాయక్, విజయ్,మన్నాపురం నాగరాజు, నాగరాజు, సతీష్, పాల్వాయి అయ్యప్, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**కందనూలు :** విశ్వ వికాస్ డిగ్రీ కాలేజ్ లో జరిగిన సైబర్ క్రైం అవేర్నెస్ ప్రోగ్రామ్ కి ముఖ్య అతిథిగా సైబర్ క్రైమ్ డీ.ఎస్.పీ ఉమ మహేశ్వర్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ మోసాలకు గురికావొద్దని చెప్పారు. ఓటిపి మోసాలు, డెబిట్/క్రెడిట్ కార్డ్ మోసాలు, పెళ్లి సంబంధాలు, బహుమతి మోసాలు, లాటరీ మోసాలు, ఉద్యోగ మోసాలు, రుణ అనువర్తన మోసాలు, ఆన్‌లైన్ మహిళలు, పిల్లల అక్రమ రవాణా, ఆన్‌లైన్ స్టాకింగ్, టీజింగ్, చైల్డ్ అశ్లీలత, మీరు సైబర్ మోసం జరిగిందని భావిస్తే వెంటనే సైబర్ క్రైమ్స్ హెల్ప్ లైన్ నెం. -1930 లేదా 155260 లేదా 100 డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్‌సీఐపీ శ్రీనివాస్, నాగర్ కర్నూల్ ఎస్ఐసీ రామేశ్వర్ రెడ్డి తో పాటు ముగ్గురు కానిస్టేబుల్స్, 150 మంది స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# మధ్యంతర భృతి 15 శాతం ఇవ్వాలి

- టీఎస్ యుటిఎఫ్ వంగూరు మండల అధ్యక్షులు ఎం నరసింహ

**వంగూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మధ్యంతర భృతి ఐదు శాతం ప్రకటించి రాష్ట్ర ఉద్యోగుల పట్ల తనకున్న అక్కసు వెళ్లగెక్కిందని ఐదు శాతం ఐఆర్ ఇవ్వడం తీవ్ర ఆందోళనకు గురిచేసిందని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించి కనీసం 15శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని యూటీఎఫ్ అధ్యక్షులు నరసింహ డిమాండ్ చేశారు . ఎన్నడు కూడా ఏ ప్రభుత్వం కూడా ఇంత తక్కువ ఐఆర్ ప్రకటించిన పాపాన పోలేదని, ప్రభుత్వం పునరాలోచించి ఉద్యోగస్తులకు ఐ ఆర్ పెంచడంతోపాటు ఆ ఉద్యోగుల ఆరోగ్య పథకం పెన్షనర్లకు వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డీఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోల్కంపల్లిలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాశీనాథం, చంద్రశేఖర్ , పరశురాములు , రఘువీర్ , శ్రీకాంత్ , కిషన్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## అండర్-17 ఖోఖో టోర్నమెంట్

## కం సెలెక్షన్లోలో జిల్లా బాలికల ప్రతిభ



**కందనూలు :** 67వ ఎస్‌జిఎఫ్ ఉమ్మడి జిల్లా అండర్-17 ఖోఖో టోర్నమెంట్ కం సెలెక్షన్లో వనపర్తి జిల్లా ఘనపూర్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా బాలికలు అత్యంత ప్రతిభ కనపర్చి మొదటి బహుమతితో విజయం సాధించారు. బాలురు అండర్ -17 ఇయర్స్ ఖోఖోలో అత్యంత ప్రతిభ కనబరిచి రెండో బహుమతితో ఉమ్మడి జిల్లాలోనే నాగర్ కర్నూల్ జిల్లా విజేతలుగా నిలిచారు. నాగర్కర్నూల్ జిల్లా ఖో ఖో ప్లేయర్స్‌ని జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ ఎం.గోవిందరాజు ప్రత్యేకంగా అభినం దిం చారు. క్రీడాకారుల ప్రతిభ పాటవాలను ప్రత్యక్షంగా తిలకించిన జి ల్లా సెక్రెటరీ పాండు, జిల్లా ఎస్‌పీసీ కో-ఆర్డినే టర్ కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ ప్రశంసించడం జరిగింది . జిల్లా సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు పోల మల్లయ్య , సామా రమేష్ ,ప్రకాష్ పురంచంద్ ,రమేష్, డాక్య మోహన్లాల్ ,కృష్ణ ,కుమారస్వామి విజేందర్. క్రీడాకారుల యొక్క నైపుణ్యాలను అభినందించారు.

# ముదిరాజ్‌ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : సర్పంచ్



**తెలకపల్లి :** ముదిరాజుల( మత్స్యకారుల) సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమనిసర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏడవ విడత ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాళ్లపల్లిలో మత్స్య సహకార సంఘం సభ్యులతో కలిసి గ్రామంలోని చెరువులలో సర్పంచ్ 66 వేల ఉచిత చేప పిల్లలను మత్స్యశాఖ అధికారుల తో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ప్రధాన ఎజెండగా పెట్టుకుని మత్స్యకారుల కుటుంబాలకు జీవనాధారంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మత్స్య సొసైటీల బలోపేతం కోసం "మత్స్య సమీకృత పథకం" క్రింద మొదటి విడతలో మత్స్య సంఘ సభ్యులకు అండగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీ ద్వారా లునాలు, బుల్లోరా, ఆటోలు ,డీసీఎంలు, వాహనాలు ,ఐస్ బాక్సులు, వలలు ,అందించడం జరిగిందని గుర్తు చేశారు.మత్స్య సమీకృత పథకం క్రింద అర్హులైన మత్స్యకారులకు రెండో విడతలో వలలు, లూనాలు, బులోరా, ఆటోలు, డీసీఎం,వాహనాలు ,అందించుటకు ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని తెలిపారు. అనంతరం మత్స్య సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు మాధవొని గజ్జల్లయ్య, మామిళ్ళ శంకరయ్య మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలకు చేయూతనిచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా (రుణపడి) నిలుస్తామని అన్నారు మరియు మత్స్య సొసైటీ కమిటీ హాల్ నిర్మించాలని మత్స్య సొసైటీ లకు వడ్డీ లేని రుణాలు ఇ వ్వాలని, 1000 కోట్లతో ముదిరాజ్ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో 60 లక్షలకు పైగా ఉన్న ముదిరాజులకు జనాభా దామాషా ప్రకారం అవకాశం కల్పించాలని కోరారు. ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏ గ్రూపుకు మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ నివేదికను సుప్రీంకోర్టుకు అందించిందని సుప్రీంకోర్టు న్యాయవాది డీఎల్ పాండు ముదిరాజ్ సూచించడం జరిగిందన్నారు ఇది కొద్ది రోజుల్లోనే అమల్లోకి రానున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు గజ్జలయ్య శంకరయ్య ఉపాధ్యక్షులు ఆంజనేయులు డైరెక్టర్లు రాములు శివ కమిటీ సభ్యులు నిరంజన్ లింగయ్య దశరథం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎత్తు, బరువులను నమోదు చేయాలి : సీడీపీఓ



**గట్టు :** నీతి ఆయోగ్ అస్పిరేషన్ బ్లాక్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం మల్దకల్ ప్రాజెక్ట్ సీడీపీఓ కమలా దేవి రాయపురం , గట్టు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. పిల్లల ఎత్తు, బరువులను నమోదు చేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారుల ఎత్తు, బరువుల తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉంటారని వారికి సూచించారు. అంగన్వాడీ టీచర్లు పరిసరాల్లో తప్పనిసరిగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వెంకటరావమ్మ, ఉమామహేశ్వరిసుజాతమ్మ , రాజేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమ్మె



**ఊట్కూర్ :** ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం మండలంలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్ ఉద్యోగులను సివిల్ సర్వెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎనిమిది గంటల పని,పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 12 .24. 36. సంవత్సరాల సర్వీస్కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ ఐదు లక్షలకు పెంచాలని, గ్రాట్యువిటీ రూ.5 లక్షలకు పెంచాలని, గ్రామీణ తపాలా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్న , రాజు, స్వాతి, సునీత, అస్త సిద్దు , బాలాజీ , నేహా, హరి, సర్వోత్తమచారి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల హామీతో అంగనవాడీల సమ్మె విరమణ

**నారాయణపేటటౌన్ :** అంగన్వాడీలు గత 24 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టి బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ లతో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర నాయకులు భూపాల్ తదితరులు జరిపిన చర్చల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించినట్లు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు , హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.వెంకట్రామరెడ్డి , సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనం టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు 1లక్ష రూ. మధ్యాంతర భృతి 5 శాతం ఇస్తామని, అంగన్ వాడీలకు పీఆర్సీ వర్తింప చేస్తామని, 24 రోజుల సమ్మె వేతనాలు చెల్లిస్తామని అంగీకరించినట్లు తెలిపారు.

# దేశంలోనే తెలంగాణను.. ముందు వరసలో నిలబెట్టాం

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



**మాగనూరు :** సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరసలో నిలబెట్టామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం మక్తల్‌లో రూ .34 కోట్లతో 150 పడకల ఆసుపత్రి, అగ్నిమాపక కేంద్రం ప్రారంభం, రూ .156 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.72 లక్షలతో మార్కెట్ కమిటీ కార్యాలయం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు హరీష్ రావు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. అనంతరం మక్తల్ లోని పంపు హౌస్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు పోతున్నదని తెలిపారు. మక్తల్ లో రూ. 34 కోట్లతో150 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం వైద్య సేవలు ప్రతి ఒక్కరికి అందేలా దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం కాపాడుతున్నట్లు తెలిపారు. మక్తల్ను ఆకుపచ్చ మక్తలుగా మార్చినట్లు తెలిపారు. ఆనాడు తాగడానికే నీరు లేని పరిస్థితి కాగా నేడు 2 లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బీమా , రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు రైతులకు ఆదర్శంగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఇటీవల రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నారాయణపేట జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా ఇంటి వద్దకే వచ్చే సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నారాయణపేట జిల్లా అయ్యిందని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి,కల్యాణ లక్ష్మి రైతు బీమా రైతుబంధు 24 గంటల కరెంటు రైతు రుణమాఫీ తదితర పథకాలతో పాటు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించినట్లు తెలిపారు. నారాయణపెట్ జిల్లాకు మెడికల్ కాలేజీ వచ్చింది, అనేక అభివృద్ధి కార్యక్రమలు చేస్కుంటున్నము అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ ఎలా అభివృద్ధి చెందిందో వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కేటీఆర్ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. మక్తల్‌కి 3మున్సిపాలిటీ వచ్చినవి ప్రతి గడప గడపకు పథకాలు అమలు చేస్తున్నమని, పాలమూరు - రంగారెడ్డి ద్వారా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం బీసీ బందు కింద రూ లక్ష చెక్కులను, దళిత బంధు, మైనారిటీలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి గొల్ల కురుమలు గొర్రె పిల్లను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెం సుచరిత రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గిడ్డంగుల చైర్మన్ రజనీ సాయిచంద్, జెడ్పీ చైర్మన్ వనజ ఆంజనేయులు, నిజాం పాషా, శ్రీనివాస గుప్తా,శ్రీధర్ గౌడ్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.తంతంతంతంత

## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

**నారాయణపేటటౌన్ :** మహిళల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో ఏర్పాటు చేసిన మెప్మా , మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే మహిళలకు సాధికారిక ఏర్పడిందని మహిళలు ఆర్థిక పరమైన వైరుధ్యాలను నుంచి బయటపడి ఇప్పుడు వారు తమ సొంత కాళ్లపై నిలబడి ఉన్నారని ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు అండదండాలు ఉంటాయని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బీఆర్ఎస్ పభుత్వం ఏర్పాటుకు మేమంతా కృషి చేస్తామని మహిళల సంఘం నాయకురాళ్లు తెలిపారు. అనంతరం మహిళా సంఘాల నాయకులకు ఇక్కడ ఉన్న వివిధ మహిళా సం ఘాల వారికి జిల్లా కేంద్రంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనం తరం మహిళా సంఘాల నాయకులు శాసన సభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డిని గజమలతో సత్కరించి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘా ల నాయకులు,ప్రజాప్రతినిధులు,వివిధవార్డు కౌన్సిలర్లు,మహిళలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ



**ఊట్కూర్:** ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ అన్నారు. ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటితో పదవ రోజుకు చేరుకుంది. సమ్మెను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఫిక్స్ వేతనం రూ. 18000 చెల్లి ంచాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ , ఈఎస్ఐ చట్టబద్ధ సౌకర్యాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. జాబ్ చాట్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆశా వర్కర్లు , బాలమణి , ఆశబీ, సబిర బేగం , మున్ని బాయ్, రేణుక లతో పాటు వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల భిక్షాటన



**నారాయణపేటటౌన్ :**తమ సమస్యలు పరిష్కరించాలని ఆశాకార్యకర్తలు గత పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల యూని యన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారితోషికం పేరుతో ఆశా కార్యకర్తలను శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాధిక, విజయలక్ష్మి, నాగమణి, జయమ్మ, అంజమ్మ, ఉమ, రేణుకా, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల భిక్షాటన



**మాగనూర్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 9 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం మాగనూరు మండలకేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు భిక్షాటన చేశారు. అసెంబ్లీలో వేతనాలు పెంచుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి 17 నెలలు అయినప్పటికీ విడుదల చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.గత తొమ్మిది నెలలుగా మధ్యాహ్న భోజన బిల్లులు పెండింగ్లో ఉండడంతో కార్మికులు అప్పులఊబీలో కూరుకుపోయారని సీఐ టీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు మాగనూరు మండల అధ్యక్షురాలు ప్రమీల, శంకరమ్మ, ఉమా, సారా, లక్ష్మీ, దేవమ్మ కృష్ణ మండల అధ్యక్షురాలు గంగమ్మ, బాబు, మైముదా, పార్వతమ్మ, పద్మ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

- రేవంత్‌రెడ్డివి మాటలే తప్పా చేతలు లేవు
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



**కోస్గి :** బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అని, తొమ్మిది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన రేవంత్ రెడ్డి పిట్ట కథలు చెప్పడం... వట్టి మాటలే తప్పా ఏనాడు నియోజకవర్గ అభివృద్ధి పై శ్రద్ధ చూపలేదని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం 50 పడకల ప్రభుత్వాసుపత్రి ప్రారంభం, కమ్యూనిటీ హాళ్లు, రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు, శంకుస్థాపనకు ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, సమాచార భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ , ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి దగ్గరనో, మంత్రి దగ్గరనో నియోజక వర్గంలోని అభివృద్ధి పనుల కోసం ఒక్క లెటర్ ఇవ్వలేదని.. నేనే తెచ్చిన అని చెప్పడం సరైనది కాదన్నారు. గతంలో ఎన్నికలప్పుడు గురునాథ్ రెడ్డిని 100 మీటర్ల లోతున పాతిపెట్టి బొంద పెడతా అన్నా వ్యక్తి ఈరోజు గురునాథ్ రెడ్డి ఇంటికి ఎందుకు పోయాడో చెప్పాలని అన్నారు. కర్ణాటక బార్డర్‌లో ఉండడం వల్ల గత ప్రభుత్వాలు కొడంగల్‌ను పూర్తిగా విస్మరించాయని, 2018 తర్వాత దాదాపు రూ.500ల కోట్లు మంజూరు చేసి అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నూతనంగా కోస్గి, కొడంగల్ మున్సిపాలిటీలను ఏర్పాటు చేసుకొని 80 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. ఆరున్నర కోట్లతో సయ్యద్ పహాడ్ దర్గా నుంచి ఏబీకే ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించామని రెండు నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. భారత్ మాలలో భాగంగా మహబూబ్‌నగర్ నుంచి చించోలి వరకు రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమయ్యాయని రెండు నెలల్లో మున్సిపాలిటీ పరిధిలో పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 1647 మంది లబ్ధిదారులకు రూ. 82 కోట్ల రైతు బీమా మంజూరు చేయించామన్నారు. నియోజకవర్గంలోని 38,000 మంది పెన్షనర్లకు ప్రతి నెల రూ.9 కోట్ల 50 లక్షలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రెండు నెలల క్రితం ఎస్డీఎఫ్ ద్వారా రూ.50 కోట్లు మంజూరయ్యాయని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్ లకు, దేవాలయాలకు, మైనారిటీలకు నిధులు కేటాయించామన్నారు. కోస్గిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, సబ్ రిజిస్టర్ కార్యాలయం మంజూరు చేయాలని మంత్రి హరీష్ రావును కోరారు. మహిళా సంఘాలకు రూ.10 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సభా ప్రాంగణం వరకు ర్యాలీని చేపట్టారు.శివాజీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, వైస్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, డీసీసీబీ చైర్మన్ నిజాంపాషా, ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ సలీం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, వైస్ ఎంపీపీ సాయిలు, పీఏసీఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ ప్రసాద్, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, మున్సిపల్ కమిషనర్ శశిధర్, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, బందప్ప, జనార్ధన్, బాలరాజ్, ఓం ప్రకాష్,వెంకట్ నర్సింహులు,వెంకటయ్య, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ నాయకుల ముందస్తు అరెస్ట్



**నారాయణపేటటౌన్ :** అంగన్వాడీల చలో హైదరా బాద్ కార్యక్రమానికి వెళ్లనీయ కుండా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు జీ. వెంకటరామరెడ్డి, బాల్‌రామ్‌లను పోలీసులు ముంద స్తుగా హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేష న్‌కు తరలించారు. అంగ న్వాడీల సమస్యలను పరిష్క రించాలని చలో హైదరాబాద్ ఉన్నందున, నారాయ ణపేట జిల్లాకు హరీష్ రావు వస్తున్నందున సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డిని ఆరెస్టు చేసి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరిలించారు.

## గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలి



**ఊట్కూర్ :** గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ రమేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఎడవల్లి గ్రామంలో ఎంపీడీఓ పర్యటించారు.ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ర్యాంప్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గ్రామంలో తిరిగి పరిశుభ్రతను పరిశీలించారు. వర్షపునీలు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించి పిల్లలకు అందించే పౌష్టికాహారం పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , పంచాయతీ కార్యదర్శి శ్రీపాద కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే





**నారాయణపేటటౌన్ :** ఉపాధ్యాయ, అధ్యపాక, ఉద్యోగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శిలా గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి స్థానిక ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యపాక, ఉద్యోగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఐఆర్ పెంపుదల విషయంపై రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది మరియు టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు అందరికీ సమస్య లు సాధించడం కోసం పని చేస్తానని అన్నారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు 30 శాతం పీఆర్సీని వర్తించుటకు అందరి కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరిగిందని అన్నారు. భవిష్యత్‌లో రెగ్యులరైజేషన్ రావడానికి నా వంతుగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. 317 జీవో ద్వారా ఇబ్బందులు వస్తే పరిష్కరి స్తామని అన్నారు. అలాగే కాంట్రాక్ట్ లెక్చరర్ లను రెగ్యులరైజ్ చేయడం జరిగిందని, వారికి సంబంధించిన సర్వీస్ విషయాలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో చక్కగా విధులు నిర్వహి స్తున్న పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ విషయంలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. మున్సిపల్ , ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను కూడా పరిశీలించి తగు చర్యలను అందరి సహకారంతో పూర్తి చేయనున్నట్లు పేర్కొ న్నారు. నారాయణపేట జిల్లా కావడం వల్ల అందరికీ హెచ్‌ఆర్‌ఏ పెంపుద లైనదని, భవిష్యత్‌లోనారాయణపేట మున్సిపాలిటీ పరిధి పెరిగినచో ఇంకా లాభం జరుగుతుందని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశా లల అభివృద్ధి మెడికల్ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల రావడం జరిగి ందని భవిష్యత్‌లో జిల్లా అభివృద్ధికి మనం అందరం కలిసి పనిచేద్దామని అన్నారు. ముందుగా ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎమ్మెల్యేను పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి, గౌ.అధ్యక్షులు ఎం. లక్ష్మారెడ్డి, డీఐఈఓ సుదర్శన్ రావు, ప్రిన్సిపాల్ లు రంగారెడ్డి, ప్రతాప్ రెడ్డి, లెక్చరర్లు నారాయణ గౌడ్, రాంరెడ్డి, సెర్ప్ నాయకులు నారాయణ, శ్రీనివాస్, టీఎస్ ఆర్టీసీ నాయకులు సత్య నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యమ బాటకు పీఆర్టీయూ టీఎస్ వెనకడుగు వేయదు ..**

సమస్యలు ఒక్కొకటిగా సాధిస్తున్నపుడు ఉద్యమాలు అవసరం లేదని.. తప్పదు అనుకున్నపుడు ఉద్యమ బాటకు పీఆర్‌టీయూ టీఎస్ వెనుకడుగు వేయదని రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పీఆర్‌టీయూ టీఎస్ నారాయణ పేట జిల్లా సర్వ సభ్య సమావేశం స్థానిక శీలా గార్డెన్స్‌లో జిల్లా అధ్యక్షులు పీ.నర్సింహా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు హాజరై ప్రసంగిస్తూ జీవో 317 ఉపాధ్యాయులను స్వంత జిల్లాలకు ప్రభుత్వాన్ని ఒప్పించి ఖచ్చితంగా పంపిచే బాధ్యత మాది అని అన్నారు. ప్రమోషన్స్, బదిలీలు కలిసే ఉంటాయి, పండిట్ పీఈటి అప్గ్రేడేషన్ చేసే బాధ్యత పీఆర్టీయూటీఎస్‌దే నని అన్నారు. ప్రమోషన్ ట్రాన్స్ఫర్స్ ప్రక్రియ పూర్తి కాగానే 13 జిల్లాల స్పౌస్ బదిలీలు జరుగుతాయని ,317 నాన్ స్పౌస్ వారిని కూడా త్వరలో జరగబోయే రిటైర్మెంట్ ఖాళీలలో సర్దుబాటు చేసే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. ఐ ఆర్ 11 శాతం వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ ఇప్పిస్తూ కాంట్రిబ్యూషన్ అమౌంట్‌ని జీపీఎఫ్ ఖాతాలలోకి వచ్చే విధంగా చేస్తా మని అన్నారు. వికలాంగులకు 40 శాతం ఉన్న వారికి కూడా జిల్లా అల్లోకేషన్ జరిగేలా చేస్తామని అన్నారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు టైం స్కేల్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి, గౌ.అధ్యక్షులు ఎం.లక్ష్మారెడ్డి, రఘువీర్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, అనిల్, సంతోష్, రవి, వెంకటేశ్వర్ లు, వెంకటేష్, ఎల్లప్ప, నరేందర్, వీరుపక్షాప్ప, రమేష్, ప్రకాష్, వాణిశ్రీ, వరలక్ష్మి, రమేష్, సంతోష్ కుమార్, అబ్దుల్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు



**మరికల్ :** మండలం నుంచి బుధవారం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 57 ఎస్సీ ఉప కులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు మాదాసి కురువ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు మల్లేష్, ఆశప్ప , ఉమ్మడి మహబూబ్‌నగర్ 57 ఎస్సీ ఉపకులాల అధ్యక్షులు నార కొండయ్య తదితరులు బయలుదేరారు. ఈ సందర్భంగా బండారి మల్లేష్ మాట్లాడుతూ మాదాసి కురువ ఎస్సీ జాబితాలో ఉందని, ఎస్సీ కుల పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 57 ఎస్సీ ఉపకులాలు ఏకం కావడం హర్షనీయమని అన్నారు. కురువలుగా పిలవబడే మాదాసి కురువల, జీవనోపాధి గొర్రెల కాపరి, సంచారి జీవులు, ఉమ్మడి గోత్రాలు , మాదాసి కురువను పసుపు బండారు ధరించి బీరప్ప , ఎల్లమ్మ పసుపు బండారు చల్లుకుంటారని తెలిపారు. జై మాదాసి కురువ, జై జై మాదాసి కురువ, నినాదాలతో చలో హైదరాబాద్ ఆత్మగౌరవ బహిరంగ సభకు బయలుదేరారు.

## నేడు కలెక్టరేట్ ముట్టడి

**నారాయణపేటటౌన్ :** గురువారం నిర్వహించనున్న ఆశా కార్యకర్తల కలెక్టరేట్ ముట్టడి , ధర్నా విజయవంతం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ధర్నాలో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా ఉంటుందని తెలిపారు. ఈ ధర్నాలో జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల నుంచి ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ముదిరాజ్‌లను రాజకీయంగా అణిచి వేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి : బీఎస్పీ



**తిమ్మాజిపేట :** ముదిరాజ్ కులస్థులను ఏళ్ల తరబడి రాజకీయంగా అణిచి వేస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని బీ.ఎస్.పీ మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముదిరాజుల సింహ గర్జన సభ వాల్ పోస్టర్లను మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులకు రాజ్యాధికారం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 9వ తేదీన జరిగే సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల పరుష రాములు , అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బర్ల రాజు , మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , రమేష్ , సత్యం, రాములు, రవిశంకర్ , నర్సింహ, బంగారి వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## మక్తల్‌కు తరలిన నాయకులు

**ఊట్కూర్ :** మక్తల్ పట్టణంకు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ వైద్యశాఖ ల మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటన సందర్భంగా ఊట్కూర్ మండలం నుంచి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, అభిమానులు మక్తల్‌కి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి , సుధాకర్ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి , వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**క్రిష్ణా :** మక్తల్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. బుధవారం మండలంలోని తంగడిగి, కుసుమూర్తి, గుర్జాల, గుడెబల్లూర్, గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనంలో అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

